# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 20, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## రాజన్న సేవలో వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్



16లో..



2వ పేజీలో...

## రసవత్తరంగా రామగుండం రాజకీయం

**బిఆర్ఎస్ తెరపైకి వచ్చిన నలుగురు**

**చందర్‌తో అయిదుగురు పోటీ**

**అందరూ ఎన్నికల మూడ్‌లోనే ఉన్నారు**

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం అసెంబ్లీ (జనరల్) నియోజక వర్గంలో టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ రాజకీయం రసవత్తరంగా మారింది. శాసన సభ సాధారణ ఎన్నికలకు మరో తొమ్మిది నెలల సమయం ఉన్నప్పటికీ ఇక్కడ అధికార పార్టీలో టిక్కెట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరంగా సాగుచున్నాయి. ప్రస్తుతం రామగుండం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 2018 డిసెంబర్ నెలలో జరిగిన ఎన్నికలలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి టిక్కెట్ తీసుకొని టిఆర్ఎస్ అసమ్మతి వాదిగా పోటీ చేసి విజయం సాధించారు.



16 లో..

**మొన్నటి వరకు ఒక్కో స్కీమ్‌పై మేళా**

**అన్ని స్కీమ్‌లతో మహామేళా**

**పెద్ద సంఖ్యలో ప్రజలను చేర్పించడమే లక్ష్యం**

**ఈనెల 20 నుంచి 24 వరకు మహామేళా**

**పోస్టల్ ఖాతాదారులకు ఎంతో మేలు**

## పోస్టల్ ఖాతాల జాతర

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో మేళా నిర్వహిస్తుంది. పోస్టల్ శాఖలో ఉన్న అన్ని స్కీంలను ఒకే వేదికపై తీసుకువచ్చి నూతన ఖాతాదారులను చేర్పించడంతో పాటు, పాత ఖాతాదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఈనెల 20 నుండి 24 వరకు మేళా నిర్వహించనున్నారు. తపాల శాఖలో అందుబాటులో ఉన్న వివిధ ఖాతాలలో ప్రజలను చేర్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారత తపాల శాఖ నిన్నటి మొన్నటి వరకు ఒక్కో స్కీమ్‌లతో ప్రజల వద్దకు వెళ్లగా, ఈ సారి అన్ని స్కీమ్‌లతో ప్రజల వద్దకు వెళ్లేందుకు సిద్ధమైంది.



## తాళ్లల్లో జాతర

**కల్లు ఎన్నోరోగాలకు దివ్య ఔషధం**

**మూడు కాలాలు .. నాలుగు సీజన్లు**

**ఓషధ గుణాలున్న కల్లుతో సేదదీరుతున్న శ్రమజీవులు**

రామగిరి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలో ఉన్న వివిధ పల్లెగ్రామాల్లోని ఏ తాళ్లలో ఉదయం సాయంత్రం సమయంలో ఎటు చూసినా జాతర లెక్క కనిపిస్తది. ఉదయం నుంచి మొదలుకొని రాత్రివేళ వరకు తాళ్లలోని మండువాల దగ్గర సందడిగా రోజంతా గడిచిపోతుంది. బయట దొరికే బ్రాందీ, విస్కీ, బీరు కన్నా ధర తక్కువ అదే విధంగా ప్రకృతి ఒడిలో సేదదీరే అవకాశముండటంతో పాటు, తదితర పరిశోధనల్లో ఈ పానీయం ఆయురారోగ్యాలకు రక్షణగా నిలుస్తుంది తాటి కల్లు అని పూర్వీకుల, వృద్ధుల నుంచి వ్యక్తమైతుంది.



2 లో..

## మాడిశెట్టికి సాహితీ పురస్కారం



16వ పేజీలో...

# తాళ్లలో జాతర

మొదటి పేజీ తరువాయి...

అదే విధంగా లిక్కర్ ఆరోగ్యానికి హానికరమని ప్రజల్లో కొంత అవగాహన కలుగుతుంది. దీంతో తాటి, ఈత కల్లుకు రోజురోజూ ఆదరణ పెరుగుతుందని గీతకార్మిల్లోంచి ఓ అభిప్రాయం వ్యక్తమైతుంది. దీంతో పాటు తాటికల్లులో అంతో ఇంతో ఔషధ ఇప్పటికి గుణాలుండటం వల్ల యువత కూడా ఈ తాటి, ఈత సురాపానానిక ఆలవాటు పడి ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు. దీంతో తాళ్లల్లో లభించే కమ్మని కల్లుతో అన్ని సీజన్ల్లోకల్లా ప్రసుత్త పోద్దాటి కాలంతో లభించే కమ్మని తాటికల్లు ప్రియులతో తాళ్లలో జాతర కొనసాగుతుంది.

**ఎన్నోరోగాలకు దివ్య ఔషధం కల్లు..:** తెల్లకల్లు (ఈత) జీర్ణకోశ వ్యాధులు, మూత్ర సంబంధిత వ్యాధులు నయమవుతాయని ప్రజల ప్రగాఢ విశ్వాసం. కిడ్నీల్లో రాళ్లు ఏర్పాడ్డా, పచ్చకామెర్లు వచ్చినా, అమ్మవారు పోసినా తెల్లకల్లు తాగించాలని డాకర్టు సైతం చెబుతున్నారంటే అతిశయోక్తి కాదు. ఈతకల్లు క్రమం తప్పకుండా తాగితే శరీరంలో ఉన్న వేడీ తగ్గుతుందని పలువురు పెద్దలు ఇప్పటికీ చెబుతున్నారు. అనేక ఆయుర్వేద మందుల్లో ఈకల్లును కలిపి తీసుకోవాలని వైద్యులు సూచిస్తారు. పోద్దాటి, పండుదాటి కుల్లు బాలింతలకు ఆరోగ్యం సహజసిద్ధంగా లభించే కల్లు తాగి రమన్ని సలహా ఇచ్చే డాక్టర్లున్నారు.

**మూడు కాలాలు ..నాలుగు సీజన్లు..:** తాటిచెట్లలో ఆడ, మగ రకాలుంటాయి నాప, పరుపు, అదే విధంగా పండుతాళ్లను ఆడ చెట్లుగా పోద్దాళ్లను మగ చెట్లుగా భావిస్తారు. ఏడాది పొడవునా నాలుగు సీజన్లుగా విభజిస్తారు. ఒక్కో సీజన్కు ఒక్కో పేరుంటుంది. చలకాలం ఆరభంలో నాపతాళ్ల సీజన్ (ఆడ చెట్లు) మొదలవుతుంది. తాటి వనంలో ఏవో కొన్ని చెట్లు మాత్రమే గెలలు వేస్తాయి. వీటి నుంచి వచ్చే కల్లు తాగితే తర్వగా నిషా ఎక్కుతుంది. ఆతర్వాత వచ్చేది పోద్దాళ్ల (మగ చెట్ల) సీజన్. డిసెంబర్ నుంచి మార్చి వరకు నాలుగు నెలలు పోద్దాటి కల్లు లభిస్తుంది. ఈకల్లు తాగితే ఆరోగ్యానికి మంచిదని పెద్దలు, అనుభవజ్ఞులు చెబుతున్నారు. అందుకే పోద్దాళ్ల సీజన్ పూర్తయ్యే వరకు తాటివనాలు, వనాల్లో వుండే మండువాలు జాతరను తలపించేలా కిటకిటలాడుతాయి. ఆతర్వాత ఎండాకాలం ప్రారంభమయ్యే సమయంలో పరుపుతాళ్ల సీజన్ వస్తుంది. వర్షాలు పడే సమయంలో వచ్చేది పండుతాళ్ల వస్తాయి, ఆయా సీజన్లలో చెట్లు గెలలు వేస్తాయి. వాటిని గౌడ్ కులస్తులు ముందుగానే గుర్తించి, వాటి చుట్టూ ఉన్న మట్టులు తొలగించి శుభ్రం చేస్తారు. గెలను రోజుకు రెండు, మూడుసార్లు మెర (సన్నగా గీయడం) చేస్తారు. ఇది నిరంతరంగా జరిగే ప్రక్రియ. ఒక వేళ ఒకటి రెండు రోజులు మెర వేయకపోతే ఆగెలలు ఇక పనికి రావు. నాలుగైదు రోజులు క్రమం తప్పకుండా మెర వేస్తే ఆగొల నుంచి కొంచెకొంచెంగా నీర వస్తుంది. కుమ్మరి కులస్తుల దగ్గర ప్రత్యేకంగా చేయించిన కుండలు (లొట్లు) తెచ్చి ఒక్కో గెలకు ఒకటి చొప్పున కడతారు. నాలుగైదు రోజుల్లో లొట్ల అడుగుభాగంలో మడ్డి (కల్లు జిగురు) అట్టులా పేరుకుపోతుంది. రోజూ వచ్చేకల్లు గౌడ కులస్తులు సాయంత్రం వేళలో ఎక్కి కిందకి దింపుతారు. గెలకు కట్టిన లొట్టి మడ్డి పడితే కల్లు తెలుపు రంగులోకి మారుతుంది. తాగితే మత్తు వస్తుంది.

**పొద్దుగాల ఈదుళ్ళల్లో....సాయంత్రం తాళ్ళల్లో..:** తెలంగాణలోని వివిధ జిల్లాలోని పల్లె ప్రాంతాల్లోని గీతకార్మికులు ఈత, తాటిచెట్లకు చిత్ర విచిత్ర పేర్లు సినిమా హీరో హీరోయిన్లు జమున, సావిత్రి, రంభ, ఊర్వశి, మేనక, సౌందర్య, చిరంజీవి, వెంకటేష్, నాగార్జున, తదితర హీరోల పేర్లను, బంగారుతీగ, డగ్గివాము, మోహిని, సారాసీసా, మోసగాడు, తదితర పేర్లు పెట్టి నిత్యం ఉదయం సాయకాలం ఆలవాటుగా పిలుస్తూ కల్లుగీస్తారు. అదే విధంగా వాటి కల్లును తాగేందుకు ప్రసుత్తం యువత, పట్టణ ప్రజలు ఇష్టపడుతున్నారు. అదే విధంగా తాటిచెట్లపంపకం సమయంలో చెట్టుకు పేరు పెట్టి, చెట్టు వివరాలు రాసే బుక్ (సారుకోల)లో నమోదు చేసేవారు. ఈవిచిత్ర పేర్లున్న తాటి కల్లుకోసం కొందరు పడిచచ్చేవారు ఇప్పటికీ ఉన్నారంటే అశ్యర్యకరం. అబ్బా ఈచెట్టు కల్లు ఏముందిరా పొద్దుగాల ఈదుళ్ళలో సాయంత్రం తాళ్ళలో అంటూ లొట్టలేకుంటూ తాగేవాళ్ళు అనేకంగా ఇప్పటికి ఉన్నారని గీతకార్మికులు చెబుతున్నారు.

**తాటికల్లుకు గిరాకీ డిమాండ్..:** తెలంగాణాలోని వివిధ ప్రాంతాల్లో మద్యం దుకాణాల్లో ఎన్ని ఉన్న అందులో ఎన్నిరకాల బ్రాందీ, విస్కీ, బీరు అందుబాటులో ఉన్న తాటి చెట్ల నుంచి సహజ సిద్ధంగా లభించే కల్లును తాగేందుకు వస్తున్నారంటే అతిశయోక్తి కాదు. ఇక పండుగలు, పెండ్లిళ్లు, ఇతర ఫంక్షన్లు ఉన్నప్పుడు ఆదివారాలు, ప్రత్యేక సెలవుల రోజుల్లో తాటివనాలు కిటకిటలాడుతున్నాయి. బర్తడే పార్టీలు, ఫ్రెషర్స్ డే రోజైతే వనంలో ఉన్నకల్లు మొత్తం తమకే కావాలని యువత ముందుగానే డబ్బులు అడ్వాన్స్ రూపంలో ఇవ్వడం జరుగుద్ది. వివిధ పట్టణాల్లో ఉన్న వారు తమ బంధుమిత్రులను తాళ్లకు వెంటబెట్టుకొని వెళ్లడం కల్లు రుచిచూపించడం ఇటీవలే కాలంలో పెరుగుతోంది. అదే విధంగా పట్టణాల్లోంచి పల్లెలోకి అప్పుడో ఇప్పుడో వచ్చే బంధువులు సైతం తాటి, ఈతకల్లు కావాలని అడగడం దానికొరకు తాళ్ల మండావాలకు వెళ్లి సేవిచడం ప్రసుత్త రోజుల్లో కనపడుతుంది. దీనికితోడు దివ్యౌషధమైన తాటి, ఈతకల్లు ఆరోగ్యాంకు మంచిదని వైద్యులు చెప్పడంతో, ఇందులో ఆల్కాహాల్ ఉండదని తెలియడంతో కొన్ని కుటుంబాల సభ్యులంతా కలిసి కల్లు తాగడం అలవాటుగా మారింది. ఉదయాన్నే మాంసం వండుకొని, చపాతీలు చేసుకొని వనాలకు వెళ్లడం, అక్కడ కుండా చికెన్, బొంగుచికెన్ తదిర వంటకాలు చేసుకొని ఇంటిళ్ళిపాదీ ఎంజాయ్ చేయడం జరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికి తాటి, ఈతకల్లుకూ డిమాండ్ ఉంటోంది. బీరు, బ్రాందీ, తాగినా సరే, చివరన తాటికల్లు తాగనిదే పట్టణాల్లోని వాసులు కొందరు తృప్తి చెందని వారు లెక్కలేరు.

ఓషధ గుణాలున్న కల్లుతో సేదదీరుతున్న శ్రమజీవులు..: ఎన్నో ఓషధ గుణాలున్న ఈత, తాటీకల్లుతో తెలంగాణాలోని వివిధ పల్లెలోని శ్రమజీవులు చాలమంది వృద్ధులు సాయంత్రమైతే చాలు కల్లుబొట్టుతో గొంతు తడుపుకోనిదే నిద్రపోరు. రోజూ పొద్దున పాలు తెప్పించుకున్నట్లే ఏడాది పొడుగునా శ్రమజీవులు వాడిక పట్టి మరీ కల్లు తెప్పించుకుంటారు. కల్లు తాగని రోజు నిద్రకూడా పోని వారు ఎందరో ఉన్నారు. పల్లెల్లో ఇప్పటికీ ఎంతో మంది శ్రమజీవులున్నారు. అందుకే వారు ఇప్పటికీ 90ఏళ్ళపైబడినా ఆర్యోగ్యంగా ఉన్నారని గీతాకార్మికుల అభిప్రాయం.

నీరాకు డిమాండ్..: ఈత నీరకు సైతం గ్రామాల్లో డిమాండ్ ఉంటుంది ఈతచెట్టును కొత్తగా గీసే సమయంలో చెట్టు నుంచి చుక్కచుక్కగా వచ్చే పానీయాన్నీ నీరగా పిలుస్తారు. కొబ్బరి నీళ్లకంటే ఇవి ఎంతో శ్రేష్ఠంగా రుచికరంగా ఉంటుంది. దీనిని కల్లుగా గుర్తించరు. ఇందులో మత్తు పానీయాన్ని అందరూ ఎంతో ఇష్టంగా తాగుతారు. సాయంత్రం వేళలో ఈత చెట్లను గీసి కుండ కడతారు. కల్లు రుచిగా ఉండేందుకు నవోతు, ఇలాచీ, పుదీనా, వేస్తారు. దీంతో నీర మరింత రుచికరంగా తయారవుతుంది. తెల్లవారకముందే ఈనీరను ఈతచెట్టు నుంచి తీసి అక్కడే తాగుతారు. ఈనీర తాగితే కిడ్నీలో రాళ్లు సైతం కుగుతాయని అదే విధంగా చిన్న సైజులోకి మారి పడిపోతాయని ఇప్పటికి పలువురు అంటున్నారు.

నీర, కల్లులో ఉండే కొన్న ఔషధాలు..: మలబద్ధకం, గ్యాస్ సమస్యలను దూరమవుతాయి, రోగనిరోధక శక్తి పెరుగుతుంది, నీరతో ఫ్లోరోసిస్ తీవ్రత తగ్గుతుంది, మినరల్స్ రక్తకణాలను వృద్ధి చేస్తాయి, నీరను వివిధ ఆయుర్వేద మందుల్లో వాడుతారు, నీరలో ఆల్కహాల్ ఉండదు, తాటికల్లులో నాలుగు శాతం మాత్రమే ఆల్కహాల్ ఉంటుందని గీతాకార్మికుల చుబుతున్నారు, ముఖ్యంగా ఈ కల్లులో ఉండే సుక్రోస్, ప్రోటీన్స్ సహజసిద్ధమైన



తీపిని కలిగి ఉండి శక్తిని పెంచుతాయని పలువురు అభిప్రాయంను వ్యక్తం చేస్తున్నారు.

**కుల వృత్తిలోనే ఆనందం..వీరగొని శ్రీనివాస్ గౌడ్,**

నా పేరు వీరగొని శ్రీనివాస్ గౌడ్ మాది రామగిరి మండలంలోని లొక్కకేసారం గ్రామం, వారసత్వంగా గీత వృత్తిలోకి వచ్చాను. మా కుటుంబానికి కల్లు గీత ఆసరా అయింది. వ్యవసాయం చేస్తూనే ఎనిమిదేండ్లపై తాటి, ఈత చెట్లను తీస్తున్నాను. కల్లు ద్వారా ఆదాయం బాగానే వస్తుంది. అన్నింటిని మించి కల్లు గీయడం ఆనందాన్నిస్తుంది. దీంతో నిత్యం కులవృత్తిలో కొనసాగుతన్నా ఈక్రమంలో నాకు ఆనందంగా ఉంది. అదే విధంగా మండలంలోని ప్రజలందరూ తాటి, ఈత కల్లునీ ఆదరించి మన ఆరోగ్యాలను కాపాడుకోవాలి వీరగొని శ్రీనివాస్ గౌడ్,

**ఆరోగ్యానికి మంచిది..మితంగ తాగాలి..రాజాపూర్ గ్రామా సర్పంచ్ పాశం ఓదేలుయాదవ్,**



నా పేరు పాశం ఓదేలుయాదవ్ రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామా సర్పంచ్ని, తాటికల్లు ఆరోగ్యానికి మంచిదే కానీ దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలి. అతిగా తీసుకుంటే అనారోగ్యం పాలవకతప్పాదు. కల్లులోని పాషకాలు ఆరోగ్యాన్ని కాపాడతాయి. గతంలో కల్లుతీతకు గీత కార్మికులు మట్టి కుండలు వాడేవారు ఇప్పుడు కొందరు గీతాకార్మికులు ప్లాస్టిక్ బాటిళ్ల వాడుతున్నారు. దీనిని సాధ్యమైనంత వరకు మండలంలోని గీతాకార్మికులు తగ్గించి పూర్వం వాడిన కుమ్మరి కుండలనే వాడితే బాగుంటుందని రాజాపూర్ గ్రామా సర్పంచ్ పాశం ఓదేలు యాదవ్ అన్నారు.

**ఆదరిద్దాం ఆరోగ్యంగా ఉందాం...రామగిరి బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి కొండవేన ప్రభాకర్ యాదవ్,**



రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో గీత కార్మికులున్నారు. కొన్ని గ్రామాల్లో సింగరేణి సంస్థ వీస్తరణలో కొన్ని చెట్లను గీతాకార్మికులు కొల్పోయారు. తాళ్ళు కొల్పోయిన వారిలో ముందుగా మా నాగేపల్లి గ్రామం ఉండటం బాధాకరం. దీంతో కొందరూ పక్క గ్రామాల్లో వలస వెళ్లి వృత్తి కొనసాగిస్తూ కమ్మని తాటి, ఈత కల్లును గీస్తూ మండలంలోని వివిధ గ్రామల్లోని శ్రమజీవులకు అందిస్తూ ప్రత్యక్షంగా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూనే వారు ఉపాధిని పొందుతున్నారు. ఇది ఆనందనీయం. అదే విధంగా ఈకమ్మని తాటి, ఈతకల్లును మనందరం ఆదరిద్దాం... ఆరోగ్యంగా ఉందామని రామగిరి బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి కొండవేన ప్రభాకర్ యాదవ్ అన్నారు.

## రసవత్తరంగా రామగుండం రాజకీయం

మొదటి పేజీ తరువాయి...

ఆ తరువాత టిఆర్ఎస్ పార్టీ గులాబీ కండువా కప్పుకొని కారు ఎక్కారు. పార్టీ అగ్ర నాయకులు పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ ఆశీస్సులతో విజయం సాధించిన కోర ఉకంటి చందర్కు కారు పార్టీ కూడా తగిన విధంగానే సముచిత స్థానం ఇచి ్చంది. పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా అవకాశం ఇచ్చింది. ఈ నేపథ్యంలో చందర్ పార్టీ కార్యకలాపాలు కొనసాగుతుండగా పార్టీ నుంచి మరో నలుగురు అభ్యర్థులు రామగుండం నుంచి టికెట్టు రేసులో ఉండటం గమనార్హం. ప్రస్తుతం ఎమ్మెల్యే చందర్ సహజంగానే టికెట్ ఆశిస్తుండగానే కొంత కాలం నుంచి సింగరేణి కాలరీస్ సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం అయిన టిబిజికెఎస్ (తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం) ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, మరో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమం స్థాయి నుంచి పోరాటాలలో ఉంటున్న మున్సిపల్ కార్పొరేటర్ పాతపల్లి ఎల్లయ్య యాదవ్ కూడా టికెట్ బరిలోకి దిగాడు. అలాగే అంతకు ముందు నుంచి పార్టీ టికెట్ కోసం సన్నాహాలు చేస్తున్నారు. పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి కూడా టిఆర్ఎస్ పార్టీ టికెట్ మొదటి నుంచి ఆశిస్తూ వస్తున్నారు. ఈ ముగ్గురు పార్టీఇ టికెట్ ఆశిస్తున్నారని, వీరందరిని పార్టీ కార్యక్రమాలకు కూడా ఆహ్వానించకుండా వారందరిని పక్కన పెట్టి ఎమ్మెల్యే తన రాజకీయ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఇక ఇంత వరకు తనకు ఎదురు లేదని భావిస్తున్న కోరుకంటి చందర్కు మరో బలమైన అభ్యర్థి కోలేటి దామోదర్ కూడా టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ రామగుండం ఎమె ్మల్యే టికెట్ కోసం సన్నాహాలు చేస్తున్నారు. రామగుండం పాత బజార్ ఏరియా ఆయన జన ్మ స్థలం కావడం, రామగుండం ప్రభుత్వ పాఠశాలలో చదవడం లాంటివి అన్ని కూడా ఆయనకు రామగుండం టికెట్ ఆశించడం ఆయన జన్మ హక్కుగా ఆయన భావిస్తున్నారు. అందుకే ఆయనకు ఎమ్మెల్యే కావాలనే కోరిక సహజంగా ఉండటం అన్ని రకాల అర్హతలు ఉన్నాయని భావించి ఆయన మనసులోని మాటను ఇటీవల బయట పెట్టారు.

**కీలకమైన దామోదర్ ప్రకటన...:** ఇది ఇలా ఉండగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్గా గత ఏడు సంవత్సరాలుగా కీలకమైన పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ఎంతో కీలకమైన పదవీలో క్యాబినేట్ హోదాలో ఉన్నారో పార్టీ పరంగా కూడా ఆయన టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కూడా అంతే సమానమైన హోదాలో కొనసాగుతున్నారు. అందుకే కోలేటి దామోదర్ రామగుండం నుంచి పార్టీ తరుపున టికెట్ కావలనడం ఇక్కడి రాజకీయ వర్గాలలో అత్యంత ముఖ్యమైన చర్చనీయాంశంగా తయారైంది. కావునా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూడా కోలేటి దామోదర్ ప్రకటన ఆశా మాశిగా తీసుకోకుండా ప్రత్యామ్నాయ ఆలోచనలతో ఆచి తూచి అడుగులు వేయాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే కోలేటి దామోదర్ స్వయంగా రాజకీయ అనుభవం, అన్ని రకాల అధికారులతో కూడా సంబంధాలు ఇప్పటికే కలిగి ఉన్నారు. పైగా ఆయన నిర్వహిస్తున్న చైర్మన్ పదవీ కూడా రాష్ట్ర ప్రభుత్వంలో అత్యంత కీలకమైన శాఖ అని గుర్తింఆల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంత కీలకమైన శాఖలో ఏకధాటిగా ఏడు సంవత్సరాల కాలంగా ఆయన పక్కకు మారకుండా క్యాబినెట్ హోదా కలిగి ఉన్నారంటే ఇక్కడ మనం ఆయన క్రమశిక్షణ ప్రధానంగా పరిగణలోకి తీసుకోవాలి. ఎందుకంటే పోలీసు శాఖలో అతి ముఖ్యమైనది క్రమశిక్షణ, అలాంటి క్రమశిక్షణ కలిగిన కోలేటి దామోదర్ లాంటి క్రమశిక్షణ కలిగిన వ్యక్తులకు టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తారు అనే విషయం ఇక్కడ మనకు దామోదర్ ఉదాహరణ కళ్లకు కట్టినట్లు కనిపించనున్నది. ఏది ఏమైనా రామగుండం రాజకీయాలలో కోలేటి దామోదర్ పార్టీ టికెట్ ఆశిస్తున్నాను... పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశిస్తే తప్పక రామగుండం నుంచి ఎన్నికలలో పోటీ చేస్తానని ప్రకటించడం ఈ ప్రాంత రాజకీయాలలో అత్యంత కీలకమైన ప్రకటనగా పరిగణించబడుతుంది.

## మోతె గడ్డ ఆలయ ఆదాయం రూ.12,63,328

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతె గడ్డ వీరన్న స్వామి శివరాత్రి కళ్యాణోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం వీరభద్రుని ఆలయంలో హుండీ లెక్కింపు ఆలయ కమిటీ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ ఏడాది ఆలయ ఆదాయం రూ.12,63,328 అని తెలిపారు. గత సంవత్సరం రూ.10,17, 873 ఆదాయం రాగా గత సంవత్సరం కంటే సుమారు రెండు లక్షల పైచిలుకు ఆదాయం ఎక్కువ వచ్చినట్లు ధృవీకరిం చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, ఆలయ ఈవో, ఆయల కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## తారకరత్నకు నివాళి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

నందమూరి కుటుంబసభ్యుడు, సినీ హీరో నందమూరి తారక రత్న అకాల మృతికి తెలంగాణ రాష్ట్ర నాటక రంగ సం స్థల సమాఖ్య జిల్లా సంయుక్త కార్యదర్శి కొమరం దామోదర్రావు తన సంతాపాన్ని తెలిపి తారక రత్న చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. సీతనగరం గ్రామం లో జరిగిన ఈ కార్యక్రమంలో కళాకారులు పిలకా నాగేందర్రెడ్డి, ముక్కెర రాంబాబు, ఆకుల కృష్ణార్జునరావు, ఆకుల రామారావు, ఎగ్గడి ప్రభాకర్, సంతపూరి నర్సింహారావు, కర్రి భాస్కర్, గోసంగి కిరణ్, పాల్గొన్నారు.

# ఆగని మానేరు అక్రమ ఇసుక తరలింపు

**- పట్టించుకోని అధికారులు**

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మండలంలోని గోపాల్‌పూర్, చిన్నఓదాల,ఆరెంద, వెంకటాపూర్ గ్రామాలనుండి అక్రమగా మానేరునది నుండి ఇసుకను అక్రమార్కులు యధేచ్ఛగా తరలిస్తున్నను సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మానేరు నదినుండి అక్రమార్కులు పగలు, రాత్రి తేడా లేకుండా ఇష్టాను సారంగా ట్రాక్టర్లలో ఇసుకను తరలి స్తున్నను అధికారులు చూసిచూడనట్లు వ్యవహ రిస్తున్నారు. మండలంలోని ఉప్పట్ల, గుంజ పడుగు గ్రామాలనుండి గోదావరినది నుండి సైతం అక్రమార్కులు ఇసుకను తరలిస్తున్నారు. వీటితో పాటు ముత్తారం మండలం ఖమ్మంపల్లి మానేరు నది నుండి ఇసుకను తరలిస్తున్నారు. ఈ ప్రాంతం నుండి ఇసుకను మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు నిరంతరం ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఈ అక్రమార్కులు తమను ఏ అధికారి పట్టుకోరని వారికి ఇవ్వాల్సినవి ఇస్తున్నామని ట్రాక్టర్ యజమానులు బహిరంగంగా చెప్పుకోవటం విశేషం, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్ర మార్కులు జేబులు నింపు కుంటున్నను ఏమాత్రం పట్టించుకోని అధికారులు మౌనం వీడాలని కోరు తున్నారు. అధికారుల పట్టించు కోక పోవటంతో అక్ర మార్కులు మరింత రెచ్చిపోయి ఇసు కను తరలిస్తున్నారు. ఆదివారం వస్తే నిరాటంకంగా ఇసు కను తరలి స్తున్నారు. అక్రమార్కులు ట్రాక్టర్లను ఇసుక లోడ్‌తో అధిక స్పీడ్‌తో రావటంతో ప్రమాదాలు జరుగు తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లతో ఎప్పుడేం జరుగుతుందోనని ప్రజలు భయ పడుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధి కారులు చర్యలు తీసుకుని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాలని కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతోనే పారిశుద్ధ్య కార్మికుడు మృతి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



విద్యుత్ శాఖ అవలంబించిన నిర్లక్ష్యంతోనే రామగుండం మున్సిపల్‌లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు ఆయిళ్ల సందీప్ మృతి చెందాడని హ్యూమన్ రైట్స్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎస్.రమేష్, ప్రధాన కార్యదర్శి జి.మధు ఆరోపించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫోరం నిజనిర్ధారణ కమిటీ సందీప్ కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వాస్తవ విషయాలను తెలుసుకొని, ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ విద్యుత్ శాఖ నిర్లక్ష్యపూరితమైన ధోరణికి సందీప్ ప్రాణం పోయిందని, దాని వెల కేవలం 5లక్షల రూపాయలని ప్రకటించడం, పూర్తి స్థాయిలో బాధితులను తప్పుదారి పట్టించే విధంగా ఉందని అన్నారు. విద్యుత్ శాఖ వైఖరిని ఈ సందర్భంగా వారు ఖండించారు. రామగుండం మేయర్‌ను కలిసి ఈ విషయాలను నివేదించి మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అజయ్, కిషోర్, రంజిత్, అ చ్చుత్, దేవేందర్, అరికిల్ల, మార్వాడి సుదర్శన్, ముడిమడుగుల మల్లన్న, దుర్గం నగేష్ తదితరులున్నారు.

## మాదాడి ప్రభాకర్‌రెడ్డికి జీవసాఫల్య పురస్కారం అందజేత

**- విద్యార్థి యువత ఆధ్వర్యంలో సత్కారం**

*మంథని - ప్రభాతవార్త*



వివిధ సంస్థలకు అధ్యక్షునిగా పనిచేసిన సీనియర్ న్యాయవాది మాదాడి ప్రభాకర్‌రెడ్డికి శివరా త్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని విద్యార్థియవత ఆధ్వర్యంలో జీవ సాఫల్య పురస్కారాన్ని ఆ సంస్థ అధ్యక్షుడు కొండేల మారుతి అందజేశారు. స్థానిక శ్రీలక్ష్మినారాయణస్వామి దేవాయలంలో ఏరా ్పటు చేసిన కార ్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ 87వసంతాలతో విరాజిల్లుతున్న మాదాడి ప్రభాకర్‌రెడ్డి విద్యార్థిదశ నుండి అనేక రంగాల్లో రాణిస్తూ అత్యంత ప్రతిభకనభర్చేవారని అదేవిధంగా పలువిద్యా సంస్థలకు అధ్యక్షునిగా, లయన్స్‌క్లబ్ అధ్యక్షునిగా, ఫ్రెండ్ ్సక్లబ్ అధ్యక్షునిగా ఉంటూ ప్రజాప్రతినిధిగా కూడ ఆయన విశేషసేవలను అందించారని ఆయన అన్నారు. అవార్డు గ్రహీత మాదాడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు విద్యార్థి యువత ఆధ్వర్యంలో జీవసాఫల్య పురస్కారం అందించటం ఎంతో స్ఫూర్తినింపిందన్నారు. తన శేషజీవితం హితోక్త వదనం వైపు ఉంటుందన్నారు. ఈ కార ్యక్రమానికి ఫ్రెండ్స్‌క్లబ్ మాజీ అద్యక్షుడు చందుపట్ల సుధాకర్‌రెడ్డి, అధ్యక్షుడు పోరెడ్డి గోపాల్‌రెడ్డి, రామడుతు మారుతీరావు, బార్‌అసోషియేషన్ అద్యక్షుడు హరిబాబు, ప్రధానకార్యదర్శి చందుపల్ల రమణకుమార్‌రెడ్డి, రఘోత్తరం రెడ్డి, నల్లగొండ శ్రీనివాస్, మార్వాక సుదర్శన్, మాజీ జడ్పీటీసీ మూల సరోజన, రేపాల ఉమ, కొండేల శ్యామల, నల్లగొండ సులోచన తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ హత్యకేసులో పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించాలి

*రామడుగు(ప్రభాతవార్త):*



మండలంలోని గుండి గ్రామంలో గత మూడు రోజుల క్రితం సోదరుడి చేతిలో దారుణ హత్యకు గురైన గోల్లె వినోద్ మృతిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆధార్‌కార్డు స్వచ్ఛంద సంస్థ అద్యక్షులు కరీంనగర్ కార్పోరేటర్ కంసాల శ్రీనివాస్ కోరారు. ఆదివారం గుండి గ్రామంలోని వినోద్ చిత్రపటానికి పూలామాల వేసి నివాళులుఅర్పించి కుటుంబ సభ్యులను బందు మిత్రులను పరామర్శించారు. అనంతరం హత్యకు దారి తీసిన విష యాలపై గ్రామస్తులను అడిగి తెల్సుకుని గ్రామ పెద్దలు కుల పెద్దల సమక్షంలో దశదిన కార్యక్రమాల కొరకు ఎంపిటిసి సభ్యులు మడ్డిశ్యాంసుందర్ కువిరాళంగా ఐదువేల రూపాయలనువిరాళంగా అందజేశారు.

## అనారోగ్యంతో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయుడు మృతి

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



యైటింక్లయిన్ కాలనీలోని స్పేస్ స్కూల్‌లో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న జంగా రమేష్ (45) గత కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధ పడుతూ కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రమేష్ మృతి పట్ల యైటింక్లయిన్‌కాలనీకి చెదిన పలువురు ఉపాధ్యాయులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతిపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాదె భూమయ్య మాట్లాడుతూ వృత్తి పట్ల ఎంతో అంకిత భావంతో పని చేస్తూ ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన ఆయన లేకపోవడంతో విద్యార్థులకు తీరని లోటని అన్నారు.

## ముత్యంపేటలో నిప్పంటుకొని గడ్డివాములు దగ్ధం

*మల్యాల, ప్రభాత వార్త:*



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన బద్ధం మల్లిఖార్జున్ రెడ్డి అనే రైతుకు చెందిన పొలంలో పశువులకు మేతకు నిల్వచేసిన గడ్డివాము ఆదివారం ప్రమాదవశాత్తు నిప్పంటు కుని దగ్ధమ య్యాయి. సమాచారం తెలుసుకున్న రైతులు జగిత్యాల అగ్నిమాపక దళ సిబ్బందికి సమాచారం అందించగానే ఫైర్ ఇంజన్ సకాలంలో చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కాగా ఈ సంఘటనలో సుమారు 650 గడ్డి కట్టలు కాలిపోగా వీటి విలువ సుమారు 60వేల వరకు ఉంటుందని అంచనా. రైతు మల్లిఖార్జున్ రెడ్డిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్య కారణాలతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ఆత్మహత్య

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామపంచాయతీ పరిధీలోని ఎడ్లపల్లి గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. గ్రామస్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మాచనపల్లి గ్రామ పంచాయతీ పరిధీలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సంగీత (20) అనే యువతి కడుపునొప్పితో ఆరు నెలల నుండి బాధపడుతుంది. ఆరు నెలల నుండి పలు ఆసుపత్రులలో వైద్యచికిత్స పొందుతున్న కడుపునొప్పి తగ్గకపోవడంతో కడుపునొప్పి బాధ భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబ సభ్యులు హన్మకొండలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. అదే విధంగా ఎడ్ల భాస్కర్



(28) అనే యువకుడు లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్య చికిత్స పొందిన వ్యాధీ తగ్గకపోవడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యాయాత్నానికి పాల్పడగా గమనించిన కుటుంబసభ్యులు హన్మకొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెండడంతో గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి. మృతురాలు తండ్రి ఎడ్ల సుధాకర్, మృతుడి తండ్రి ఎడ్ల తిరుపతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ కె. రామచందర్ రావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client **Smt. GURAM RATHNAMANI, W/o DASHARATHH REDDY**, aged about 73 years, Occ: House Wife, R/o H.No.1-12, Bejjanki Village, & Mandal, Siddipet District, Telangana State, is the absolute owner and possessor of open land admeasuring 363 square yards, in Survey No.1338, situated at Chandrampet Village, Sircilla Town, Erestwhile Sircilla Rural, Rajanna Sircilla, Karimnagar District, Telangana State, bounded by NORTH: Land of Basth Khan, SOUTH: Land of Khaja Moindduddin Mahmood, EAST: Road WEST: Land of Hamid Khan, so the General Public hereby informed that some people roaming saying that they are absolute owners of above said land by creating false and fabricated documents, so my client states that with this clear notice also anybody purchased or entered into any agreement with third parties they are only held responsible for all the future consequences, Hence this General Public Notice.

**Y.RAVINDRA PRASAD**
Advocate
H.No.1-39/1, Gejjanki
Village and Mandal, Siddipet
District. **Mb:9949218307**

**PUBLIC NOTICE**

General Public is hereby informed that my client **Sri. Dr. GURAM SRINIVAS REDDY, S/o DASHARATHH REDDY**, aged about 52 years, Occ:Doctor, & Smt.Guram Rathnamani, W/o. Dasharathh Reddy, aged about 73years, Occ: House Wife, R/o. H.No.1-12, Bejjanki Village, & Mandal, Siddipet District, Telangana State, are the absolute owner and possessor of open land admeasuring 453 square yards, in Survey No.1367/A, situated at Jyothinagar of Chandrampet Village, Sircilla Town, Rajanna Sircilla, Karimnagar District, Telangana State, bounded by NORTH: Land of Narayana , SOUTH: Road, EAST: Road WEST: Land of Basth Khan, so the General Public hereby informed that some people roaming saying that they are absolute owners of above said land by creating false and fabricated documents, so my client states that with this clear notice also anybody purchased or entered into any agreement with third parties they are only held responsible for all the future consequences, Hence this General Public Notice.

**Y.RAVINDRA PRASAD**
Advocate
H.No.1-39/1, Gejjanki
Village and Mandal, Siddipet
District. **Mb:9949218307**

# ప్రతి యువకుడు ఛత్రపతి శివాజీ కావాలి

## - బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

సమాజంలోని ప్రతి యువకుడు ఛత్రపతి శివాజీ వారసునిగా ఉండాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో మంథనిలో భారీ శోభయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలువీధుల గుండా వెళ్లి అయ్యప్పస్వామి దేవాలయం నుండి ప్రధాన చౌరస్తామీదుగా బ్రిడ్జిరోడ్ వరకు శోభయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో మహిళల కోలాటాలు, డిజె నృత్యాలతో కాషాయజెండాలతో శోభయాత్రను నిర్వహించారు. అనంతరం బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని బిజెపి



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డితో కలసి అవిష్కరించారు. ఈ సందర్భంగా చందుపట్ల సునీల్‌రెడ్డి మాట్లాడుతూ మరాఠ యోధుడు మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరుడు ఛత్రపతి శివాజీ అని ఆయన అన్నారు. దేశం కోసం ధర్మం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి ఎంతోత మందికి ఆదర్శంగా నిలిచాడన్నారు. ప్రతి యువకుడు ఛత్రపతి శివాజీనీ ఆధర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. భారత దేశంలో మొగల్ సామ్రా జ్యాన్ని ఎదిరించి మరాఠ వీరునిగా పేరు గాంచిన మహానీయుడు శివాజీ అన్నారు. మహిళలను గౌరవించి సతీస హాగమనాన్ని రూపు మాపిన వ్యక్తి అన్నారు. శివాజీ తన 16వ ఏటనే కత్తిపట్టి శత్రువులను ఎదురించిన ధీశాలి అని ఆయన అన్నారు. శివాజీ అన్ని కులాలను, మతాలను గౌరవించి సమాననంగా చూశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాశ్, నాంపల్లి రమేశ్, భోగోజు శ్రీనివాస్, పోతరవేన క్రాంతికుమార్, చిలువేరి సతీష్ సదాశివ్‌తో పాటు పలువురు బిజెపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## ఆలయ నిర్మాణంకు విరాళం అందజేత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణంకు మంగళపల్లి గ్రామానికి చెందిన కీ.శే. వెల్మ వెంకటరెడ్డి జ్ఞాపకర్థం సతీమణి వజ్రవ్వ కుమారులు మన్మోహన్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి 3 లక్షల రూపాయల విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. ఆలయ నిర్మాణంకు విరాళం అందజేసిన వజ్రవ్వ కుటుంబ సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు గ్రామంలో నిర్మాణం చేసే శ్రీ వెంకటేశ్వర ఆలయ నిర్మాణంకు దాతలు ముందుకువచ్చి ఆర్థిక సహాయం అందజేసి గుడి నిర్మాణంకు సహకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెల్మమల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏనుగు స్వామి రెడ్డి, నాయకులు గాండ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గోన్నారు.

## సాయిబాబా ప్రధాన ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా ప్రధాన ఆలయానికి చొప్పదండి పట్టణమునకు చెందిన గుర్రం శంబులింగారెడినడ అరుణ దంపతులు ఆలయ చైర్మెన్ గుర్రం హన్మంతరెడ్డికి 51116 రూపాయల విరాళాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన మార్చి నెల 9న గురువారం నిర్ణయించడం జరిగిందని అన్నారు. 6,7,8,9 తేదిలలో సోమ, మంగళ, బుధ, గురువారం రోజులలో శోభయాత్ర హోమ యజ్ఞం, చండీయాగం, ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు ఇస్తుండడం అభినందనియమని దాతలను కొనియాడారు. దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు శరవెగంగా జరుగుతున్నాయని ట్రస్టు సభ్యులు ఆలయ నిర్మాణ పనులు పర్యవేక్షించి తమవంతుగా మీ తరుపున స్నేహితులు గాని, బందువులు ద్వారా గాని ట్రస్టు సభ్యులను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహక ట్రస్టు సభ్యులు దండె లింగన్న, దూస రాము, కొల్లూరి ఆనందం, కటుకం మహేష్, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో యువకులు అధిక సంఖ్యలో ఛత్రపతి శివాజీ విగ్రహం వద్దకు చేరుకోగా గ్రామాల్లో పలు వీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ అనంతరం ఛత్రపతి శివాజీ విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులతో పాటు నాయకులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా శివాజీ యొక్క ధైర్య సాహసాలు, విజయాలు, దేశభక్తి గురించి పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, శివాజీ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితునికి చిన్ననాటి మిత్రుల చేయూత

### రూ.60 వేలు సాయం

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన నేరెళ్ల రాములు కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా ఇటీవలే చికిత్సలో భాగంగా ఎడమకాలు తొలగించారు. రాములు ఆర్థికంగా కొంత ఇబ్బంది పడుతుండగా 1988-89 ఎస్ఎస్‌సి గ్రూప్‌కు చెందిన తన చిన్ననాటి మిత్రులు కలిసి రూ.60 వేలు సేకరించారు. ఆదివారం రాములు ఇంటికి వెళ్లి మిత్రబృందం సభ్యులు ఇట్టి రూపాయలను రాములుకు అందించారు.

## పాఠశాల పిల్లలకు ఉచిత వైద్య శిబిరం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మండలంలోని కల్లూర్ గ్రామం శివారులోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 250మంది విద్యార్థులకు పట్టణానికి చెందిన సాయిరాం పిల్లల ఆస్పత్రి వైద్యులు అనురాధవేణుగోపాల్‌లు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులతో పాటూ సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని దుర్వినియోగం చేయకుండా చదువుపైన శ్రద్ధ చూపి జీవితంలో రాణించాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరుచుకొని లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల్ మంచిర్యాల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా లోంక రామేశ్వరం జాతర

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని పోతారం గ్రామంలో శ్రీలోంక రామేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా జాతర మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. కాగా మండలంలోని అంబారిపేట్ గ్రామంలోని శ్రీఓంకారేశ్వరస్వామి, పోతారం గ్రామంలోని శ్రీలోంకరామేశ్వర స్వామి వేడుకల్లో సిరిసిల్లా జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆది శ్రీనివాస్‌ను ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, పీసీసీ కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి.అజీం, ఎంపీటీసీ పులి శిరీషహరిప్రసాద్, నాయకులు కల్లెడ గంగాధర్, మండలోజి నరేష్‌చారి, ఆదిరెడ్డి, రవి, నర్సయ్య, సంతోష్, తిరుపతి, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నదానం

వీణవంక, ప్రభాత వార్త:

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండో రోజైనా ఆదివారం వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో అదే మండలంలోని ఉమా మహేశ్వర ఆలయంలో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మందికి మహా అన్నదానం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీల కుమార్, ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్, సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త శేఖర్, వెంకట రమణ, పున్నం చందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ రాజశేఖర్‌రాజుకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల సర్కిల్ నుండి జగిత్యాల ఎస్‌బీ సీఐగా బదిలీపై వెళ్లిన రాజశేఖర్ రాజును కోరుట్ల ఎమెల్యే కల్వ కుంట్ల విద్యా సాగర్‌రావు క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమెల్యే విద్యా సాగర్‌రావు మాట్లాడుతూ కోరుట్ల సీఐగా చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై సతీష్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఎంబేరి నాగభూషణం, అన్వర్, పేర్ల సత్యం, నాయకులు ఆడెపు మధు, ఫయీం, బట్టు సునీల్, పోగుల లక్ష్మీరాజం, పండిత్ రాజేశ్వర్‌లతో పాటూ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## ఆకర్షించిన వీరభద్ర ఖడ్గ విన్యాసం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తూంగూర్ గ్రామంలో శ్రీ గుట్ట రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా రెండవ రోజు స్వామి వారి పల్లకి సేవ పురస్కరించుకొని గ్రామంలోని మొదటి ద్వారం అయిన కమాన్ చౌరస్తా (బస్టాండ్) వద్ద అర్చకులు శివపార్వతులకు దిష్టి తీసి శివతాండవ విన్యాసం,వీరభద్ర ఖడ్గ విన్యాసం చేశారు.ఇందులోని వీరభద్ర ఖడ్గ విన్యాసాన్ని చూడడానికి భక్తులు వందలాదిగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతిజితేంధర్,ఉప సర్పంచ్ రమేష్,ఎంపిటిసి ఆడెపు మల్లేశ్వరితిరుపతి,ఆలయ చైర్మన్ కొల్లూరి ప్రభాకర్,ఆలయ కమిటీ మెంబర్స్ ,ఆలయ అర్చకులు రాజన్న,ప్రవీణ్,గూడెం సత్తన్న,విగ్నేష్,భక్తులు పాల్గొన్నారు.

## హిందూవాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో ఆదివారం హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజి శోభయాత్ర స్థానిక ఎంపిడివో కార్యాలయం నుండి 9 గ్రామాలను కలుపుతూ శోభ యాత్ర నిర్వహించారు. శ్రీరాముల పల్లిలో బైక్ ర్యాలీ ముగింపు చేసి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మండల బాధ్యులు కోల అనిల్ మాట్లాడుతూ మహనీయులు శివాజీ మహరాజ్ బాటలో నడిచి హిందూ ధర్మ పరిరక్షణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సురేంధర్, అమరేంధర్, పవన్,కార్తీక్, అనిల్,గణేష్,మహేంధర్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి వారి ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్.అనంతరం ఎమ్మెల్యేకు తీర్ధ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించిన అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు.

## ఉగాది పురస్కారం అవార్డుకు ఎంపికైన రామకిష్టయ్య

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు సంగనభట్ల చిన్న రామకిష్టయ్య గత 23 ఏళ్లుగా సాహిత్యంలో ఎన్నో రచనలు రాయగా చెన్నైలోని తెలుగు వెలుగు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేస్తున్న తెలుగు–వెలుగు బిరుదుకు రామకిష్టయ్యను ఎంపిక చేశారు. రామకిష్టయ్య పలు పత్రికలలోని మ్యాగ్జిన్‌లో పలు రచనలు చేశారు. కాగా రామకిష్టయ్య ప్రతిభను గుర్తించిన సదరు సంక్షేమ సంఘం ఉగాది పురస్కారానికి ఎంపిక చేయగా మార్చి 12న చెన్నైలో ఉగాది పురస్కారాన్ని అందజేయనున్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామల అభివృద్ధి

### అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం వడ్డెర కాలనీ గ్రామంలో రూ.15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి గ్రామంలో



నూతనంగా నిర్మిస్తున్న రామాలయ పనులను పరిశీలించి,ఎ.వెంకటికి సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.24 వేలు విలువగల చెక్కును అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అంతర్గాం గ్రామానికి చెందిన చింతలపల్లి సుప్రియకు ఇటీవల కొండగట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు రాజమణి గంగాధర్, బోనగిరి నారాయణ, ఉప సర్పంచ్‌లు నాగమ్మ లక్ష్మణ్, ఎంపిటిసి భూపెల్లి శ్రీనివాస్, నోముల శేఖర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, స్వామిరెడ్డి, యూత్ అధ్యక్షులు స్వామి రెడ్డి, నాయకులు, ఎల్లాల రాజీరెడ్డి, సురేష్, మల్లేషం, ఆదిరెడ్డి, లోక శేఖర్‌రెడ్డి ,శ్రీనివాస్,సిఐ ఆరిఫ్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## హిందువుగా పుట్టినందుకు గర్విస్తున్నా...

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



హిందువుగా పుట్టినందుకు గర్విస్తున్నానన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.జగిత్యాల పట్టణంలో గీతవిద్యాలయం దగ్గర ఆదివారం శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ కుల మత బేధాలు లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు.కుల మతాల రాజకీయం చేయడం ద్వారా ఏ దేశం కూడా అభివృద్ధి చెందదని తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలని కోరారు.శాంతి భద్రతలు ఎక్కడైతే ఉంటాయో ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలు సహకరించాలని అన్నారు.ఏ దేశం అయితే మతాల పేరిట విద్వేషాలు,రెచ్చగొట్టే విధంగా ఉన్నాయో అభివృద్ధికి దూరంగా పురోగతి లేకుండా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి ముదిగంటి రవీంధర్‌రెడ్డి,మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్,మండలోజు రాజేంధర్,పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయి,జిల్లా రైతు బంధు సమితి సభ్యులు దామోధర్‌రావు,కౌన్సిలర్‌లు జుంబర్తి రాజ్ కుమార్,పంబాల రామ్‌కుమార్,నాయకులు,కార్యకర్తలు,హిందూ బంధువులు,తదితరులు పాల్గొన్నారు.

## తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ నిర్మాణానికి విరాళం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ నిర్మాణానికి సరిపోను భూమి లేనందున గ్రామ పంచాయతీ పక్కన గల దాదాపు 4 గుంటల భూమిని రూ.8 లక్షలకు కొనుగోలు చేశారు.దీనికి విరాళంగా పోలు శ్రీనివాస్ రూ.10 వేలు,జేరిపోతుల కొమురయ్య రూ.10 వేలు అందించారు.వీరికి గ్రామ పంచాయతీ పాలకవర్గం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కావున దాతలు సహకరించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహాయపడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మమల్లేష్‌యాదవ్,ఎంపిటిసి మహేష్,ఉప సర్పంచ్ లక్ష్మిమల్లయ్య,వార్డు సభ్యులు సత్యనారాయణరావు,వెంకటేశ్,రమమల్లేషం,కో ఆప్షన్ అంజయ్య,సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ సురేష్‌రావు,ఎఎంసి డైరెక్టర్ లక్ష్మణ్,వైస్ చైర్మన్ గంగాధర్,మాజీ సర్పంచ్ హరేంధర్ ధర్మపురి రాజేంధర్,సాయిలు మహేంధర్,జనార్ధన రావు,రాజు,లక్ష్మన్,పంచాయతీ కార్యదర్శి కొమురయ్య,గ్రామంలోని అన్ని కుల సంఘాల పెద్దమనుషులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాస విత్తనాలు పంపిణీ సిద్ధం

జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామ పశువైద్య ఉప కేంద్రంలో పశువైద్య ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందు కూరి పూర్ణచందర్ తెలిపారు. పాడి పశువుల పెంపకంలో పశుగ్రాసానికై ప్రోటీన్స్ కల పచ్చి మేత తప్పనిసరని రైతులు గమనించాలి.కావున క్యాష్ 24 హైబ్రీడ్ జొన్న రకం సబ్సీడిపై ఐదు కిలోల బ్యాగుకు రూ.438 రూపాయలుండగా రూ.328 సబ్సిడీ పొంగ రూ.110 రూపాయలకు ఐదు కిలోల బ్యాగు పొందవచ్చని మొక్కజొన్న రకం 5 కిలోల బ్యాగుకు రూ.300 ఉండగా రూ.225 సబ్సిడీ పొంగ రూ.75కు పొందవచ్చని పేర్కొన్నారు.కావున లక్ష్మిపూర్ సబ్ సెంటర్ పరిధిలోని ధర్మారం జాబితాపూర్ రఘురాములకోట ఆసక్తి గల రైతులు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పొందవచ్చని తెలిపారు.

## ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల తీవ్ర సంతాపం

### వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు.ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన కంటోన్మెంట్ నియోజకవర్గానికి, సికింద్రాబాద్ ప్రాంతానికి గొప్పగా సేవలందించారని అన్నారు. సాయన్న మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్ధించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త :



ఓటమి ఎరుగని వీరుడు శత్రువుల గుండెల్లో ధీరుడు హిందూ బంధువులందరికి ఆత్మీయ బంధువైన చత్రపతి శివాజీ జయంతి వేడుకలను వెల్గటూర్ మండలంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వ హించారు. అఖిలపక్ష పార్టీల నాయకులంతా కలిసి శివాజీ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూల మాలతో అలంకరించి నివాళులర్పించారు. యువకులంతా డిజె సౌండ్స్ మధ్యన కాషాయ జెండాలను రెపరెపలాడిస్తూ గ్రామాల గుండా బైక్ ర్యాలీ తీశారు.శివాజీ మహారాజ్‌కు జై అంటూ రాష్ట్ర రహదారిపై నినాదాలు చేస్తూ హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో పత్తిపాక వెంకటేష్,చల్లూరి రామచంద్రం,బొడ్డు రామస్వామి,మెరుగు మురళి,గోపతి నరేష్,రేగోండ రామన్న,శివాజీ భారీ సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**

పట్టణంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి, చిత్రపటానికి బిజెపి శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివాజి చేసి ఎన్నో గొప్ప పనుల గురించి కొనియాడి యువత శివాజీని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాంబారి ప్రభాకర్, సురభి నవీన్, సుఖేంధర్, నవీన్, మ్రరి పోచయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో..**

ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని వేంపల్లి గ్రామంలో శివాజీ విగ్రహానికి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఆదివారం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామంలో ఉదయం 11గం.లకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి సర్పంచ్ బిట్ల నరేష్, ఎంపిటిసి గూగ్లావత్ రాజేంధర్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు దివాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దశరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిపై సమీక్షించిన డైరెక్టర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 2 పరిధిలో బొగ్గు ఉత్పత్తిపై డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ ఏరియా జిఎం ఎ.మనోహర్‌తో కలిసి జిఎం ఛాంబర్‌లో ఆదివారం సమీక్షించారు. ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో బొగ్గు ఉత్పత్తి పెంచడానికి నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ఏరియా అధికారులకు తగు సూచనలు చేశారు. బొగ్గు రవాణాను అత్యంత వేగవంతంగా నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులతో అన్నారు. సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, సర్వే అధికారి నర్సింగ రావు తదితరులున్నారు.

## ఎపిఎంను వెంటనే ఆరెస్ట్ చేయాలి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మండలంలో రాఘవపేట్ గ్రామానికి చెందిన మద్దెల అనురాధ అనే దళిత మహిళ మహిళ సంఘం లో వివోఎగా విధులు నిర్వహిస్తున్న తరుణంలో అనురాధను ఆకారణంగా తిట్టడం, అవమానపర చడం వంటి చర్యలకు పాల్పడిన ఎపిఎంను వెంటనే ఆరెస్ట్ చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్ర రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఇలా అహంకారంతో ప్రవర్తిస్తూ ఉద్యోగం చేస్తున్న మహిళలపై దుర్భాలాడుతున్న ఆధికారులకు బద్ధి రావాలంటే ప్రభుత్వం స్పందించి సస్పెండ్ చేసి ఎస్సి, ఎస్టి అట్రాసిటి కేసులో తొందరగా ఆరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 21న వాహనాల వేలంపాట


**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలకు ఈనెల 21న వేలంపాట నిర్వహించనున్నట్లు మెట్‌పల్లి ఎక్సైజ్ సిఐ ఎం.రాధ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ఎక్సైజ్ ఆధికారి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించబడునని ఆసక్తి గల వారు ఈనెల 21న ఉదయం 10గం.లకు మెట్‌పల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు నిర్వహించే వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## పచ్చునూరులో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలం లోని పచ్చునూర్ గ్రామంలో ఆరేపల్లి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీమహారాజ్ 393వ జయంతి వేడుకలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ఉపసర్పంచ్ దాసరి వేణుగోపాల్ పాల్గొని ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు చిలగాని అంజయ్య, బాలగోని శ్రీనివాస్, ఎల్కపెల్లి పౌల్, రాజుకుమార్, శ్రీనివాస్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మట్టిని సంరక్షించాలి

**-ఈషా సద్గురు ఫౌండేషన్ సభ్యుడు అంకతి సత్యనారాయణ**

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టిని సంరక్షించాలని ఈషా సద్గురు ఫౌండేషన్ సభ్యుడు అంకతి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కనకసోమేశ్వర కొండ వద్ద సంబంధితా సేవ్ సాయిల్ స్టిక్కర్లు, పోస్టర్లను గ్రామస్థులతో కలిసి ఆవిష్కరించారు. జీవకోటి మనుగడకు ప్రకృతి సంపద ఎంతో అవసరమని, సద్గురు ఆదేశాల మేరకు ప్రపంచవ్యాప్తంఆ సేవ్ సాయిల్‌పై ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్, దేవదాయ కమిటి అధ్యక్షుడు గంగరాజం, బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



యువత శివాజీ చరిత్రను తెలుసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని జూలపల్లి సర్పంచి నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం రోజున చత్రపతి శివాజీ 393 వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ మాట్లాడుతూ భారతమాత సంకెళ్లను తెంపడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప పోరాడ యోధుడు శివాజీ అన్నారు. నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు దేశభక్తిని అలవర్చుకొని దేశ రక్షణ కోసం ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోగురము రమేష్,మానుమండ్ల సంపత్,ఎం అంజియాదవ్,ఆవుల శ్రీనివాస్,సింగిరెడ్డి,మహిపాల్,మారం ఆకాష్,ప్రసాద్, మనోజ్, బజరంగ్ దళ్ మండల అధ్యక్షుడు వంశీలు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

పట్టణంలోని సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్న ం అనీల్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్పతనం, పోరాట పటిమను స్ఫూర్తిగా యువత తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్న విశ్వనథం, సుతారి రాములు, భాస్కర్‌లతో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని కలిసిన సిఐ రాజశేఖర్‌రాజు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును కోరుట్ల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించి ఇటీవల జగిత్యాల ఎస్బి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీపై వెళ్ళిన రాజశేఖర్‌రాజు ఆదివారం మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు జగిత్యాల ఎస్బి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజశేఖర్‌రాజును శాలువతో ఘనంగా సన్మానించారు. కాగా కోరుట్ల సర్కిల్‌లో సిఐగా రాజశేఖర్‌రాజు చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



గ్రామీణ యువత చెడు అలవాట్లకు లోను కాకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని మండల స్థాయి పోటీల్లో ప్రథమ విజేతగా గెలిచిన వడ్కాపూర్ రన్నర్ జూలపల్లి జట్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన పోటీల్లో యువత ఉత్సవంగా పాల్గొన్నారు అని అన్నారు.విజేతలకు నియోజకవర్గ పోటీల్లో గెలిచిన టీములకు ప్రథమ బహుమతిగా 50,000 అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుమట్ల రమాదేవి,వైస్ ఎంపీపీ ముగ్గురం రమేష్,సర్పంచులు నరసింహయాదవ్,కుంట రాజేశ్వర్‌రెడ్డి లతో పాటు ఎంపీటీసీలు,టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సిఎం కేసీఆర్ కప్ ఫైనల్ విజేత ఓదెల

## -- బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:

సిఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి నియోజకవర్గ స్థాయి సిఎం కేసీఆర్ కప్ ప్రారంభించగా ఇందులో భాగంగా మండల స్థాయి కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. మండల స్థాయి క్రికెట్ పోటీలో ఫైనల్‌కు చేరుకున్న ఓదెల, పోత్కపల్లి మ్యాచ్‌లకు ఈ టోర్నమెంట్ నిర్వాహకులు, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఓదెల జట్టు విజేతగా గెలుపొందగా ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి విజేత ఓదెల జట్టు కెప్టెన్ వంగ నవీన్ టీంకు 10వేలు చెక్కుతో పాటు ఫైనల్ ట్రోఫీని అందజేశారు. రన్నర్ జట్టుకు 5వేల



చెక్కుతో పాటు రన్నర్ ట్రోఫీని అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు రామినేని అరుణ్‌కు అందజేశారు. బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీడర్స్‌కు అవార్డులు అందజేశారు.ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి మాట్లాడుతూ. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో 22 గ్రామ పంచాయతీల నుండి ఆటలు ఆడిన టోర్నమెంట్ నిర్వాహకులకు సహకరించిన సర్పంచులకు, ఎంపిటిసిలకు, ప్రజా ప్రతినిధులకు సహకరించిన అలాగే ఈ టోర్నమెంట్ నిర్వాణ బాధ్యత చేపట్టిన మేడోబోని శ్రీకాంత్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నియోజ కవర్గ స్థాయిలో విజేతకు 50 వేల రన్నర్‌కు, 25 వేల చెక్కులను అంది స్తామని, ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, ఆకుల మహేందర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, బోడకుంట చిన్న స్వామి, కన్వీనర్ డాక్టర్ సతీష్, అనుబంధ సంఘాల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, పోచెట్టి, మధు, రాజు, పోలోజు రమేష్, నరేష్, కుమార్, మొగిళి, వెంకట స్వామి, వెంకటేశ్వర్లు, నర్సింగం, మహేష్, కుమార్, లక్ష్మణ్, సదానందం, రమేష్, రవి, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తాలో ముత్తారం యువత ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ 23 సంవత్సరాలకే రాజ్యాధికారాన్ని సాధించిన పోరాట యోధుడు శివాజీ మహారాజ్ అని కొనియాడారు. కుల, మతాలకు అతీతంగా ప్రజల మన్ననలను పొందిన గొప్ప వ్యక్తి ఛత్రపతి శివాజీ అని అన్నారు. కార్యక్రమంలో కోటగిరి అంజి ప్రసాద్, కొట్టె ఉపేందర్, దొంగల రజనీకాంత్, తాత కిరణ్, మల్యాల క్రిష్ణ, దయాకర్, కలవేన మధూకర్, కాసగోని చరణ్, అనంతుల రజనీకాంత్, జక్కుల హరీష్, తాడవేన రాకేష్, కాసగోని చందు, కలవేన వెంకీ, ఈర్ల రాజు, రమేష్ తదితరులున్నారు.

## కన్నులపండువగా శివ పార్వతుల కల్యాణమహోత్సవం

కోనరావుపేట,ప్రభాతవార్త



మహాశివరాత్రి పురష్కరించుకోని శివపార్వతుల కల్యాణమహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆదివారం కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో శ్రీ మహాదేవ శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివ పార్వతుల కల్యాణమహోత్సవం వేధ మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. మొదట కల్యాణ మండపాన్ని రంగు రంగుల పూలతో ఆలకరించి, మామిడి తోరణాలతో పెళ్లి పీఠలు తయారు చేసి, అర్చకులు కోచకంటి హరిశర్మ, శివకుమార్, కృష్ణ స్వామి, లక్ష్మణ స్వామి వారి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణ తంతు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణం విక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారి కల్యాణంను కన్నుల విందుగా విక్షించిన భక్తులు, వారి వెంట తీసుకవచ్చిన కట్నుకానులను సమర్పించి,మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దాతల సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొక్కుల భారత, ఉపసర్పంచ్ రాంరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ తిపిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరిపురంలో చత్రపతి శివాజీ మహారాజ్ 393 జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో ఆదివారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 393 జయంతి వేడుకల్లో యువత పిలుపుమేరకు ముఖ్య అతిధిగా సర్పంచ్ గుండేటి మధు యాదవ్ పాల్గొని చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మధు యాదవ్ మాట్లాడుతూ.... 23 సంవత్సరాలకే రాజ్యాధికారాన్ని సాధించి నా పోరాట యోధుడు ధైర్య సాహసుడిగా మరాఠీ ప్రజల్లో ఆ రోజుల్లో మరాఠీ రాజ్యాధికారాన్ని చేపట్టాలని, శివాజీని కోరగా అక్కడున్న బ్రహ్మణ సమాజం వారు మా రాజుగా నీకు అర్హత లేదని, మీకు చేతితో బొట్టు పెట్టలేము అని కాలితో బొట్టు పెట్టిన దానిని నవ్వుకుంటూ స్వీకరించిన మహోన్నతమైన వ్యక్తి చత్రపతి శివాజీ అని, అట్టడుగులున్న ప్రజలను సైతం తన సైన్యంలో చేసుకున్న గొప్ప వ్యక్తి కులాలకు మతాలకు అతీతంగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి చత్రపతి శివాజీ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అధ్యక్షులు జంగం సతీష్ యాదవ్, గుండేటి అశోక్, పూరెల్ల సాయి, ప్రవీణ్, జంగం ప్రదీప్, బండారి మధు, బండారి ఆకాష్, తుమ్మల మనోజ్, తుమ్మల అక్షయ్, ఈద హరీష్, బుడిగే గుణవంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బల్మూరి వెంకట్

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ బల్మూరి వెంకట్ సందర్శించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. జమ్మికుంట మండలంలోని శాయంపేట, మడిపల్లి, జమ్మికుంట టౌన్, కొత్తపల్లి, మాచనపల్లి, ఆబాది జమ్మికుంట గ్రామాలలో పర్యటించి ఇటీవల మరణించిన వివిధ ప్రమాదాలలో గాయపడిన పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

### బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు అర్ఎస్ ప్రవిణ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ అన్నారు. అదివారం రోడ్డు ప్రమాదంలో పార్టీ నాయకుడు శాంతి కుమార్ మరణించగా పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ పర మర్శించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ భరోసా కల్పిస్తూ భవిష్యత్తులో కుటుంబానికి పార్టీ అండగా ఉంటామని అదైర్యపడ్డొదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మ్యాకల మునీందర్,లింగంపల్లి మధూకర్,కొంకటి శేఖర్,రవీందర్, మహేందర్, స్వరుప, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 36వార్డు చెందిన భిల్లా లక్ష్మి కూతురు వేదశ్రీ వివాహానికి వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు 50కిలో బియ్యం అందజేశారు.అదివారం నూతన వదువును అశీర్వదించి అనతంరం 50కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, మల్లేశం, రాజు శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి ఉత్సవాలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక ఒగ్రేగడ్డ సమీపంలో గల ఛత్రపతి శివాజీ విగ్రహానికి స్థానిక ఆరె కటిక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరె కటిక సంఘం అధ్యక్షులు నాంతబాద్ మనోహార్, ఉపాధ్యక్షులు బాపురావుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విజేతలకు రూ. 10వేలు బహుమతి అందజేసిన సిఐ రాంచందర్ రావు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమిమ్రకుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో పల్లె బక్కస్వామి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను పల్లె లవ కుమార్ - విజయ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన విజేతలకు రూ. 10వేల బహు మతి జమ్మికుంట సిఐ రాంచందర్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పల్లె లవ కుమార్, కుటుంబ సభ్యులు రంజీత్ కుమార్, క్రికెట్ క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- ప్రభావిత గ్రామాల అభివృద్ధికి సింగరేణి లక్ష్యం
- జీయం టీవిరావు



**రామగిరి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభావిత గ్రామం పన్నూరులో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి పర్యవేక్షణలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్ అల్లం పద్మతో కలిసి ప్రారంభించారు. ఈక్రమంలో అడ్రియా లాంగ్‌వాల్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీయంలు మాట్లాడారు. ఆర్జీ3 ఏరియాలోని ఓసిపి1 విస్తరణలో భాగంగా గతంలో జెఎన్‌టీయూలో జరిగిన పర్యావరణ పరిరక్షణ (పబ్లిక్ హియరింగ్‌లో) వివిధ ప్రభావిత గ్రామాల అభివృద్ధికి సింగరేణి సంస్థ పలు హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియా, ఓసిపి1 ప్రాజెక్టు పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇప్పటికే అనేక అభివృద్ధిని చేయడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో భాగంగా విస్తరణకు సహకారం అందించిన ఆయా ప్రభావిత గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరంగా సంస్థ కృషి చేస్తుందని అందులో భాగంగానే ఆదివారం పన్నూరు గ్రామంలో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహణ ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు, అడ్రియా లాంగ్‌వాల్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. అదే విధంగా వివిధ గ్రామాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యల దృష్ట్యా ఈ ఉచిత మెగా వైద్యశిబిరాలను నిర్వహించడంకు గ్రామాల వారిగా క్రమపద్ధతిలో ఏర్పాట్లను పరిశీలించి శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తదితర గ్రామాల్ల ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించి గ్రామాల్లోని ప్రజలకు సేవలందించడం జరిగిందన్నారు. మిగిలిన గ్రామాల్లో కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. కాగా ఈఉచిత శిబిరంలో సర్జికల్, జనరల్, ఈఎన్‌టి, గైనకాలజిస్ట్, దంత, ఆర్తో, తదితర ప్రత్యేకావైద్యాధికారులు గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. ఈకార్యక్రమంలో స్థానిక జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద, వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవి, ఎంపిటీసీ చిందం మహేష్, ఆర్జీ3 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చగిరి నరేందర్, టీబీజీకెఎస్ ఆర్జీ3 ఉపాధ్యాక్షులు గౌతం శంకరయ్య, గోదావరిఖని ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓ డాక్టర్ కిరణ్‌రాజ్, ఏరియా ఇంజనీరు సీతారామం, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మీనారాయణ, ఓసిపి1 మేనేజర్ ఉదయ్ హరిజన్, ఓసిపి1 ప్రాజెక్టు ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఓసిపి1 వెల్ఫర్ అధికారి సునీల్ ప్రసాద్, పర్సనల్ డిజీయం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఆర్జీ3 ఓసిపి1 ఎన్విరాల్‌మెంట్ అధికారి కిషన్, గ్రామ ఉప సర్పంచ్ శ్రీనివాస్, టీబీజీకెఎస్ జీయం కమిటీ నాయకులు, పర్శ బక్కయ్య, తదితరులున్నారు.

# ప్రపంచాన్ని చదువుతోనే జయించాలి

- సొంత ఊరి రుణం తీసుకోవాలి - మెరుగైనా విద్య అందినప్పుడే అన్ని సాధ్యం
- చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థల అధినేత లక్ష్మీనర్సింహారావు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ధనం, ఆస్తులతో కాకుండా కేవలం చదువుతోనే ప్రపంచాన్ని జయిస్తామని కరీంనగర్ చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థల అధినేత చల్మెడ లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించానికి ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మొదట శివాజీ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి కార్పోరేట్ స్థాయిలో విద్యను అందించాలనే లక్ష్యంతోనే ముందుకు వెళ్తున్నామని అన్నారు. అందులో భాగంగా గ్రామంలో అధునిక హంగులతో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయడంతో పాటు, మల్కపేట రిజర్వాయర్ కట్టపైనా రామాలయం నిర్మించడం జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలలో సొంత ఖర్చులతో ఉపాధ్యాయులను, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి, నాణ్యమైనా విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్య అందరికి అందినప్పుడే అసమానతలు పోయి, ప్రతిభావంతులుగా తయారై విజయాలను అందుకుంటారని అన్నారు. అందుకే విద్యకే ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, యువకులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అవకాశం వస్తే ఈ ప్రాంత ప్రజలకు మరింతా సేవ చేసే భాగ్యం లభిస్తుందనీ, కేసీఆర్ ఆదేశిస్తే ఏ ప్రాంతం నుంచి అయిన ఎన్నికల బరిలో నిలుస్తానని అన్నారు. త్వరలోనే ఈ ప్రాంతమంతా పర్యాటక కేంద్రంగా బాసిల్లుతుందని, దానికి అనుగుణంగా వ్యాపారాలను ఏర్పాటు చేసుకునేందుకు స్థానికులు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరె లత,కరీంనగర్ డైయిరీ చైర్మన్ రాజేశ్వరరావు, బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడిన మహా వ్యక్తి ఛత్రపతి శివాజీ

- ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడిన మహా వ్యక్తి ఛత్రపతి శివాజీ అని ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు. శివాజీ 393 వ జయంతిని పురస్కరించుకుని జమ్మికుంట మండల కేంద్రంలోని ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద విగ్రహానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్ర నాయకులు శివయ్య, అధర్ సండే నాగేశ్వర్‌రావు, తిప్పార్రపు బాపు రావు, డివిజన్ ఇంచార్జ్ ప్రభాకర్ రావు హజరై మాట్లాడుతూ.... భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడిన ఏకైక రాజు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. గెరిల్లా యుద్ధాన్ని తొలిసారిగా ప్రపంచానికి నాంది పలికిన వీరుడని అన్ని మతాలను సమానంగా చూసిన గొప్ప మహారాజు ఛత్రపతి శివాజీ అని అన్నారు. 17వ ఏటాలోనే యుద్ధభూమిలోకి అడుగు పెట్టాడని అఖండ భారత్ ని విచ్ఛిన్నం చేయకుండా మొగల్ రాజులను చిన్న వయసులోనే ఎదిరించిన వీరుడు శివాజీ అని అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెంబిరె కిషన్ రావు, రాష్ట్ర యువసేన నాయకులు వజ్జేపల్లి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొడగాని రవి, వజ్జేపల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి తిప్పార్రపు వీరన్న, మండల అధ్యక్షులు ఇరువాల శ్రీనివాస్, సలహాదారులు వరికెల శ్యామ్ రావు, సర్పంచులు వజ్జేపల్లి ఆగన్న, మాజీ సర్పంచ్ శంకర్ రావు, మాజీ ఎంపిటిసిలు, ఆరె బాంధవులు శంకర్ రావు, వీరన్న, శ్యామ్ రావు, రవి, ఆరె యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రంలో
# చేపట్టనున్న మరమ్మత్తులు

- 16మండలాల్లో రెండురోజులపాటు తాగునీటి నిలిపివేత
- మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్‌కుమార్

**మానకొండూర్, ప్రభాతవార్త:** మిషన్ భగీరథ నీటిశుద్ధి కేంద్రంలో మరమ్మత్తులో భాగంగా మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల పరిధిలోని 16మండలాల్లోని పలు గ్రామాల్లో ఈనెల 21, 22న రెండు రోజులపాటు మిషన్ భగీరథ తాగునీటిని సరఫరా నిలిపి వేస్తున్నట్లు మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రామ్‌కుమార్ ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ప్రధాన నీటిశుద్ధి కేంద్రం మరమ్మత్తులు చేస్తున్నందున మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గంలోని శంకరపట్నం, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట, చిగురుమామిడి, సైదాపూర్, కోహెడ, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, జమ్మికుంట, ఎల్లందకుంట, హుస్నాబాద్, అక్కన్నపేట, భీమదేవరపల్లి, ఎలకతుర్తి మండలాలను గ్రామల ప్రజలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయబడును కావున ఆయా గ్రామాల ప్రజలు రెండురోజుల పాటు సహకరించాలని ఆయన కోరారు.

## రక్షణతో ఉత్పత్తి సాధించాలని
# జీయంలు కొప్పుల, టివిరావుల పూజలు



**రామగిరి,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఎఎల్‌పి ఏరియాలో సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను ప్రమాదరహితంగా రక్షణతో సాధించాలని ఏఎల్‌పి జీయం కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ3 జీయం తన్నీరు వెంకటేశ్వరరావులు ఆదివారం శ్రీశ్రీశ్రీ త్రయంబకేశ్వరాలయంలో ప్రత్యేకా పూజలను చేశారు. వివరాల్లోకి వెళ్ళితే ప్రతి సంవత్సరంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. అదే విధంగా మరునటి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించడం జరుగుతుంది. ఈక్రమంలో ఈ సంవత్సరం కూడా శనివారం మహా శివరాత్రిని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ త్రయంబకేశ్వరాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెల్లవారు ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించగా అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, అదే విధంగా ఆర్జీ3 ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావులు పాల్గొన్ని ప్రత్యేక పూజలను నిర్వహించి సంస్థ తమ ఏరియాలకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో ప్రమాద రహితంగా సాధించేలా, కార్మికులను చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈకార్యక్ర మంలో వారి వెంట ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మి నారాయణ, ఆర్జీ3 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చగిరి నరేందర్, టీబీజీకెఎస్ ఆర్జీ3 ఉపాధ్యాక్షులు గౌతం శంకరయ్య, ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏరియా ఇంజనీరు సీతారామం, ఆలయ కమిటీ సభ్యులు ఇనపల్లి రమేష్, తదితరులున్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్
# జయంతి వేడుకలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి మరాఠా వీరుడుగా పేరుగాంచిన భారతమాత ముద్దుబిడ్డ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను విలాసాగర్ ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు మోరే రాజన్న ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు తిప్పారపు బాబురావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వజ్జపల్లి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు యాదగిరి, నాయకులు తిప్పారపు నమ్మారావు, అదరనండే మదన్ రావు హజరై మాట్లాడుతూ... ఛత్రపతి స్త్రీలని గౌరవిస్తూ హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడని అలాంటి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఆదివారం మనం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తి ఛత్రపతి శివాజీ అని వారు అన్నారు. జయంతి వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఛత్రపతి శివాజీకి ఘనంగా జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో భక్తపురి రమేష్, కుడుతాల సమ్మరావు, కుడుతాల సంజీవ్, మోరే మధు, కుడుతాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

- ఓదెలలో ర్యాలీ



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండల కేంద్రంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 393 జయంతి ఉత్సవాలలో భాగంగా ఛత్రపతి శివాజీని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో శోభయాత్రను ఏర్పాటు చేశారు. ఈ శోభయాత్రను మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, పుట్ట సదయ్య వక్త హిందూ వాహిని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీని గ్రామంలో పురవీధుల గుండా యువత భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..... ఛత్రపతి శివాజీ 23 సంవత్సరాలకే రాజ్యాధికారాన్ని సాధించి, పోరాట యోధుడుగా ధైర్య సహసుడుగా మరాఠీ ప్రజలలో నిలిచిపోయాడు. ఆ కాలంలో మరాఠీ రాజ్యానికి రాజుగా అధికారం చేపట్టాలని, శివాజీని కోరగా అక్కడున్న బ్రహ్మణ సమాజం వారు నీకు మా రాజుగా అర్హత లేదని మీకు చేతితో బొట్టు పెట్టలేం అని కాలితో బొట్టు పెట్టిన దానిని నవ్వుకుంటూ స్వీకరించిన మహోన్నతమైన వ్యక్తి శివాజీ అని, తన సైన్యంలో చేర్చుకున్న గొప్ప వ్యక్తి శివాజీ కులాలకు మతాలకు అతీతంగా ప్రజల మన్ననలను పొందిన గొప్ప వ్యక్తి అని, రానున్న రోజులలో ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగించే విధంగా ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గంట రాములు యాదవ్, నల్ల మనోహర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, అల్లం సతీష్, తీర్థాల కుమారస్వామి, మెరుగు రంగన్న, రామినేని రాజేంద్ర ప్రసాద్, దాత రాకేష్, సంయోజక చాతర్ల కుమార్, సహ సంయోజక్ లు మేకల అనిల్, ఎంబడి మల్లేశం, గొర్ల సాయి, మేకల రవి, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులకు ఆర్‌ఎఫ్‌సిఎల్ యాజమాన్యం

# వెంటనే గేట్ పాసులు ఇవ్వాలి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆర్‌ఎఫ్‌సిఎల్ లోడింగ్, అన్‌లోడింగ్‌లో పాసులు తొలగించబడ్డ కార్మికులకు యాజమాన్యం వెంటనే గేట్ పాసులు ఇవ్వాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఐ.క్రిష్ణ డిమాండ్ చేశారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ఆర్‌ఎఫ్‌సిఎల్ లోడింగ్, అన్‌లోడింగ్ కాంట్రాక్టు కార్మికుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ బాధితుల వద్ద తీసుకున్న మొత్తం డబ్బులను తిరిగి దళారులు సబ్ కాంట్రాక్టర్లకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్‌ఎఫ్‌సిఎల్ యాజమాన్యం వంద మంది లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికుల గేట్ పాసులను తొలగించడం జరిగిందని, తిరిగి యాజమాన్యం వెంటనే గేట్ పాసులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, సౌకర్యాలు, ఇతర చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల ఆర్‌ఎఫ్‌సిఎల్ ఫ్యాక్టరీని ముట్టడించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మిగిలిన బాధితులకు సబ్ కాంట్రాక్టర్ల నుంచి ఎమ్మెల్యే డబ్బులు ఇప్పించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ఈ.నరేష్, చిలుక శంకర్, బానరవేణి రమేష్, ఐత శ్రావణ్, తివ్వని రాంకీ, నక్క మల్లేష్, మంత్రి శ్రావణ్, మంత్రి రాము, పూర్ణ చందర్, కుమార స్వామి, సిరిశెట్టి రమేష్ తదితరులున్నారు.

# వేజ్‌బోర్డు అమలులో జాప్యం కోల్‌ఇండియాకు సరికాదు

- సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు వేజ్‌బోర్డు అమలులో కోల్ ఇండియా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ జాప్యం చేయడం సరికాదని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జెబిసిసిఐ 11వ వేతన ఒప్పందం సంఘం ఏర్పడి 19 నెలల తరువాతకూడా 8 సమావేశాలు మాత్రమే ఇప్పటి వరకు పూర్తయ్యాయని అన్నారు. వేతన ఒప్పందం విషయంలో ఇంత నిర్లక్ష్యం దేనికని ప్రశ్నించారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నాలుగు జాతీయ కార్మిక సంఘాలు సంతకాలతో కూడిన సంయుక్త లేఖను బొగ్గు శాఖ మంత్రికి పంపి వివరించడం జరిగిందని తెలిపారు. స్పందించిన మంత్రి కార్మిక సంఘాల నేతలను పిలిపించి చర్చలు జరిపి, మంత్రి జోక్యంతో యాజమాన్యం మరల సమావేశాల ప్రక్రియను ప్రారంభించి ఒప్పందంపై కొంత వేగం పెంచిందని చెప్పారు. మెరుగైన వేతన ఒప్పందం కోసం 19 నుంచి 21 వరకు ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 21న అన్ని జిఎం కార్యాలయాల ముందు చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు వడ్డేపల్లి కుమారస్వామి, యతిపతి సారంగపాణి, పెండెం సత్యనారాయణ, ముదాం సత్తయ్య, ప్రసాద్, శివాజీ తదితరులున్నారు.

## బిఆర్‌ఎస్‌ను తరిమి తరిమికొట్టడమే

# బిజెపి లక్ష్యం

- బిజెపి దళిత మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణలో బిఆర్‌ఎస్ మోసపూరిత, అవినీతి పరిపాలనను తరిమి తరిమికొట్టడమే బిజెపి లక్ష్యమని పార్టీ దళిత మోర్చ జాతీయ కార్యదర్శి, కర్ణాటక రాష్ట్ర ఇన్‌ఛార్జ్ ఎస్.కుమార్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ జనగామ మండల పరిధిలోని సిఎస్‌పి కాలనీలో శక్తి కేంద్రం అధ్యక్షులు కొమురవెల్లి విశ్వనాథ్ అధ్యక్షతన ప్రజా గోసా బిజెపి భరోసా కార్నర్ మీటింగ్ ఆదివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ప్రపంచంలోని అగ్ర దేశాల సరసన భారత దేశాన్ని అన్ని రంగాల్లో నిలుపుతున్న ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని అన్నారు. ప్రధాని మోడీ ప్రపంచంలోని శక్తివంతమైన నేతల్లో ఒకరిగా ఎదగడం మన దేశానికే ఎంతో గర్వకారణమని అన్నారు. రాష్ట్రంలో పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని, ఈ నియంతృత్వ, నిరంకుశ కెసిఆర్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని అన్నారు. దేశంలో అందిస్తున్న విధంగా సుభిక్షమైన పాలన తెలంగాణలో అందేందుకు బిజెపిని ప్రజలు అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, దళిత మోర్చ సిద్ధిపేట జిల్లా ఇన్‌ఛార్జి క్యాతం వెంకట రమణ, జనగామ మండల అధ్యక్షులు జనగామ రాయలింగు, నాయకులు తడగొండ నర్సయ్య, గుండబోయిన భూమయ్య, గొట్టముక్కల నారాయణ చారి, రాయదండి శ్రీనాథ్, సదానందం, శ్రీధర్, యుగేందర్, అశోక్ తదితరులున్నారు.




# శివాజీ మహారాజ్‌ను బీజేపీ రాజకీయ లబ్ధికోసం అడ్డుపెట్టుకుంటుంది

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నిషాని రామచంద్రం



**మానకొండూర్, ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ మహారాజ్‌ని బీజేపీ రాజకీయ లబ్ధికోసం అడ్డుపెట్టుకొని నీచ రాజకీయాలను చేయడం సిగ్గుచేటని బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నిషాని రామచంద్రం అన్నారు. ఆదివారం మానకొండూర్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి ని బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిషాని రామచంద్రం పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ఆధిపత్య వర్గం శివాజీ మహారాజ్‌ని ముస్లిం వ్యతిరేకిగా ఒకేమతానికి ప్రాధాన్యత ఇచ్చిన వాడిగా బీజేపీ చిత్రికరించిందన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను బీజేపీ రాజకీయ అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధికోసం వాడుకుంటున్నారని ఆరోపించారు. శివాజీ మహారాజ్ సైన్యంలో 35శాతం ముస్లింలే అన్నారు. శివాజీ మహారాజ్ దేశంలోనే గొపంప లౌకికవాదిఅని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ని స్పూర్తిగా తీసుకొని దేశంలో బెహన్‌కుమారి మాయవతి నేతృత్వంలో తెలంగాణలో ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో బహుజన రాజ్యం సాధిస్తామని అన్నారు. బీసీలకు బీజేపీ తెరాస పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ కుల గణన చేపట్టాలని అన్నారు. తెరాస కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఎంటే జర్కండ్, తమిళనాడు, ఛత్తీశ్‌గఢ్ రాష్ట్రంలో పెంచినట్లు బీసీ రిజర్వేషన్లను 52శాతం కి పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం బీసీల రిజర్వేషన్ పెంపు కోసం బీఎస్పీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మండల కమిటీ అధ్యక్షుడు కొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు బండపెల్లి శ్రీకాంత్, అసెంబ్లీ ఇంచార్జ్ కుమ్మరి సంపత్, అసెంబ్లీ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్, మాతంగి మల్లేశం, కోశాధికారి ఎగోల్లపు వెంకన్నగౌడ్, మహిళ కన్వీనర్ జెరిపోతుల సుమలత, పద్మశాలి ఉపాధ్యక్షుడు అరెల్లి రాజు. సెక్టార్ అధ్యక్షుడు సాయికృష్ణ, ఎల్కపెల్లి రమాకాంత్, రుద్రారం ప్రశాంత్, బూత్ కమిటీ అధ్యక్షుడు రుద్రారం సాయి తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైనా ఇల్లు

- బాధితున్ని ఆదుకోవాలని వేడుకోలు - నిత్యవసరాలను అందజేసిన నరేష్‌నాయక్



**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం నిమ్మపల్లి ఊరుతండాకు చెందిన మల్యాల లింబయ్యకు చెందిన ఇల్లు అగ్నికి ఆహుతైంది. శనివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు, పక్కనే ఉన్న గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఈ అగ్ని ప్రమాదంలో లింబయ్యకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. కాగా ఈ ప్రమాదంలో నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు. కాగా అగ్ని ప్రమాదంలో నిరాశ్రయులైనా లింబయ్య కుటుంబాన్ని లంబాడీల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ రూ.3 వేల విలువగల నిత్యవసర సరుకులను అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఎల్లవేళా అండగా ఉంటామని నరేష్‌నాయక్ హామీ ఇచ్చారు.

# శివాజీ అడుగు జాడల్లో నడవాలి

**- జడ్పిటిసి కుమార్**

చందుర్తి, ప్రభాతవార్త :
ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతిని మల్యాల గ్రామంలో ఛత్రపతి శివాజీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఆశయ సాధనకు కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ముస్కెం శ్రీనివాస్, నగురం శంకర్, సర్పంచ్ గట్టు లక్ష్మినారాయణ, వైస్ ఎంపీపీ అబ్రహం, నాయకులు రామ్మోహన్ రావు, గొరై ఆనందం, లోకోజు సతీష్, పాటి సుధాకర్, పత్తిపాక శ్రీనివాస్, పంచేరుపుల దివ్యసాగర్, పొంచెట్టి అంజయ్య, ఈసరి శ్రీనివాస్, గొల్లపెల్లి సాయికృష్ణ, మూడపెల్లి ముకేష్, బిటుకు రాములు, మాధం అశోక్, గొంటి దినకర్, రొండి చంద్రయ్య, వంశీ, శివతేజ, గౌతమ్‌లు పాల్గొన్నారు.



# భక్తులతో కిటకిటలాడిన శివాలయం

**- భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం**



చందుర్తి, ప్రభాతవార్త : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో శివాలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా శివకళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య, ఎంపిటిసి మాదాసు కవిత ప్రసాద్, ఉపసర్పంచ్ పులి మంజుల మనోహర్, మాజీ ఉపసర్పంచ్ కుసుంబ జనార్ధన్, ఆలయ కమిటీ అధ్యక్షులు బోరుగాయ కమలాకర్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, మాజీ ఎంపిపీ చిలుక పెంటయ్య, బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్, చిర్రం తిరుపతి, మొకిలే విజేందర్, పొంచెట్టి రాకేష్, మర్త సత్తయ్యతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

పాలకుర్తి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : జాతర పరిసర ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర పంచా యతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జాతర పరిసర ప్రాంతాల్లోని దుకాణాలను అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శివపార్వతుల కల్యాణం, జాతర ఘనంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జాతర జరుగుతున్న దేవాలయ ప్రాంగణం చుట్టుముట్టు పరిసర ప్రాంతాలను అధికారులతో కలిసి ప్రతీ షాపుకు పాదయాత్ర చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,



చెత్తచెదారం ఉన్న షాపుకు ఫైన్ వేస్తూ భక్తులతో కాలినడకన తిరిగారు. రోడ్లపై చెత్తచెదారాలు వేయవద్దని, జాతరకు వచ్చిన భక్తులకు పిలుపునిచ్చారు. శుభ్రంగా ఉంచుకుని ప్రజలకు జరిమాన విధించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి





పాలకుర్తి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ టి.శ్రీకాంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండాకు చెందిన ధరావత్ వెంకన్న(18), ధరావత్ అనిల్(20) పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దర్శనం చేసుకున్నారని తెలిపారు. అనంతరం తిరుగుప్రయాణంలో వెళ్లుతుండగా మండలకేంద్రంలోని దర్దెపల్లి రోడ్ పెట్రోల్‌బంక్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వెంకన్న, అనిల్‌కు తీవ్రగాయాలు అయ్యాయన్నారు. సంఘటన స్థలం నుంచి వారిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించడంతో మార్గమధ్యంలో అనిల్ మృతిచెందాడని, వెంకన్నకు మెరుగైన చికిత్సకోసం వరంగల్‌కు తరలించడంతో చికిత్సపొందుతూ వెంకన్న మృతిచెందినట్లు తెలిపారు. మృతుడు వెంకన్న తండ్రి బద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

రుద్రంగి, ప్రభాతవార్త :



మహాశివరాత్రిని పురస్కరించుకుని మానాల గ్రామంలో శ్రీ భవాని శంభులింగేశ్వరస్వామి, రుద్రంగి శ్రీ బుగ్గరాజరాజేశ్వరస్వామి, శివాలయాలలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేదపండితులు నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక అన్నపూజ నిర్వహించి అభిషేకాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి వచ్చినటువంటి భక్తులకు ఆలయ అర్చకులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూపారాణి, జడ్పిటిసి మీనయ్య, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, సర్పంచులు ప్రభలత, మానస, నాయకులు గంగారెడ్డి, విడిసి చైర్మన్ రవీందర్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, రాంచంద్రంగౌడ్, తాటికొండ శ్రీనివాస్, అల్లూరి భూమారెడ్డి, తూము జలపతి, కంటల మారుతి, మోహన్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ విగ్రహం ఏర్పాటుకు విరాళం...



చందుర్తి, ప్రభాతవార్త :
చందుర్తి మండల కేంద్రంలో నూతన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణానికి చందుర్తి గ్రామానికి చెందిన మర్రి మల్లేశం(జేమ్స్) ఆదివారం 1016 రూపాయలను ఛత్రపతి శివాజీ విగ్రహ కమిటీకి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో అందజేశారు. శివాజీ విగ్రహం ఏర్పాటుకు విరాళం అందజేసిన మల్లేశంను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిర్రం తిరుపతి, బిజెపి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, నాయకులు లక్కర్సు శశి, మధు, శ్రీహరి, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



చందుర్తి, ప్రభాతవార్త :
ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఛత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి, నాయకులు సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, బత్తుల కమలాకర్, రాకేష్, లింగాల మల్లయ్య, హన్మయ్యచారి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలకు వ్యతిరేకం

## - స్పష్టం చేసిన కార్మిక సంఘాల అఖిల పక్ష కమిటీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో జరుగుతున్న గని ప్రమాదాలకు మైనింగ్ సిబ్బందిని బాధ్యులుగా పేర్కొంటూ యాజమాన్యం తీసుకున్న క్రమశిక్షణ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు అఖిల పక్షం కమిటీ స్పష్టం చేసింది. ఆదివారం మైనింగ్ స్టాఫ్ ఆధ్వర్యంలో గోదావరిఖని ఆర్సిఓఎ క్లబ్‌లో కార్మిక సంఘాల అఖిల పక్ష కమిటీ సమావేశం జరిగింది. టిబిజికెఎస్, హెచ్ఎంఎస్, ఐఎన్‌టియుసి, సిఐటియు, బిఎంఎస్ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన మైనింగ్ సిబ్బందిని ఉత్పత్తి సాధన కోసం ఒత్తిడి చేయడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు.



భూపాలపల్లి కెటికె ఓసిపి త్రి ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్ట్‌లో గతంలో జరిగిన ప్రమాదంలో కార్మికులకు గాయాలయ్యాయని, యాజమాన్యం అక్కడ పని చేసిన షార్ట్ ఫైర్ సాదుల ప్రకాష్‌ను మిస్ చేయడం, ఓవర్ మెన్ శ్రీకాంత్‌ను డి ప్రమోట్ చేయడం, సీనియర్ సర్దార్ వెంకటేశ్వర్లుకు 8 ఇంక్రిమెంట్లు కోత విధించడం అన్యాయమని అన్నారు. మైనింగ్ సమస్యల పరిష్కారం కోసం మూకుమ్మడిగా క్యాజువల్ లీవ్ పెట్టాల్సిని కార్మిక సంఘాలు సూచించాయి. దీన్ని మైనింగ్ సిబ్బంది ఏకగ్రీవంగా ఆమోదించాయి. నిరసన పోరాటాలతోపాటు సమ్మె చేయడానికి కూడా మైనింగ్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని కార్మిక నాయకులు ఇచ్చిన పిలుపుని మైనింగ్ స్టాఫ్ స్వాగతించింది. మైనింగ్ స్టాఫ్ నాయకుడు మాదాసు రామమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సింగరేణి గుర్తింపు యూనియన్ టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు జనక్ ప్రసాద్, సిఐటియు అనుబధ సింగరేణి కాలర ఈస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, బిఎంఎస్ సింగరేణి అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య, ఉద్యోగుల సంఘం నాయకుడు కామెర గట్టయ్య, కార్మిక నాయకులు పాల్గొన్నారు.




## శివాజీ పరిపాలన నేటి పాలకులందరికీ ఆదర్శప్రాయం

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఛత్రపతి శివాజీ మహారాజ్ పరిపాలన నేటి పాలకులందరికీ ఆదర్శ ప్రాయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిఎం కార్యాలయం వద్దనున్న శివాజీ విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, కుల పెద్దలతో కలిసి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. జయంతి కేక్ కట్ చేసి పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యాన్ని అంతమొందించడం కోసం యుద్ధం చేసినప్పటికీ, వారి మహిళల పట్ల ఆయన ఎంతో మర్యాదగా వ్యవహరించారని అన్నారు. శివాజీ, నిరంకుశ పాలకులైన మొఘలులకు వ్యతిరేకమే గానీ ముస్లింలకు కాదని అన్నారు. సంఘ నాయకుల కోరిక మేరకు ముందుకొచ్చిన ఆరె కుల బాంధవులందరినీ శివాజీ జన్మించిన స్వగ్రామానికి తీసుకు వెళ్తామని అన్నారు. కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ దాతు శ్రీనివాస్, ఆరెకుల సంక్షేమ సంఘం నాయకులు అదర్ సండే సమ్మారావు, మోహన్ రావు, డ్యాగం చంద్రమోహన్, వీరన్న, తిప్పారపు రాజేశ్వర్ రావు, మోర మోహన్ రావు తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చిన నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జూలపల్లి మండల కేంద్రానికి చెందిన హనుమండ్ల దుర్గమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రిలో చేరగా డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లా మనోహర్ రెడ్డికి ఫోన్ చేయగా, వెంటనే స్పందించి ఆసుపత్రికి తీసుకెళ్లి 16వేల రూపాయల డబ్బులు చెల్లించి దుర్గమ్మను డిశ్చార్జ్ చేయించారు. తాము చెప్పగానే సహాయం చేసిన నల్లా మనోహర్ రెడ్డికి దుర్గమ్మ కుల పెద్ద మనుషులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో నేరువట్ల హనుమయ్య, బెజ్జంకి సంతోష్, నెరువట్ల తేజరాజ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మానుమండ్ల సంపత్, నేరువట్ల రాజు తదితరులున్నారు.

## నందమూరి తారక రత్న మృతి తీరని లోటు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అతి చిన్న వయస్సులోనే అనంత లోకాలకు వెళ్లిన నంద మూరి మోహన కృష్ణ తనయుడు, సినీ నటుడు, టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు నందమూరి తారకరత్న (40) అకాల మరణం తీరని లోటని పెద్దపల్లి జిల్లా టిడిపి నాయకురాలు సిరవేన స్వప్న ముదిరాజ్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. కుప్పం నియోజక వర్గంలో పాదయాత్ర చేస్తున్న క్రమంలో ఆయన ఆకస్మాత్తుగా గుండె పోటుతో కూలిపోయి నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం విషాదకరమని పేర్కొన్నారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన స్వప్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యే సాయన్న మృతి పట్ల సంతాపం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ సికింద్రబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సికింద్రబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న (72) మృతి పట్ల పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సంతాపం తెలిపారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రికార్డు ఆయనకు ఉందని, ప్రజలతో ఎప్పుడూ మమేకమై అనేక సమస్యలను పరిష్కరించి, మృదు స్వభావిగా మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. వారి కుటుంబానికి ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాడాలి

ముత్తారం, ప్రభాతవార్త.



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాడాలని అంబేద్కర్ యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులు రత్నం రమేష్ పిలుపునిచ్చారు. ముత్తారం మండలంలోని స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో ప్రతీ ఒక్కరూ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని కుల మత బేధాలు లేకుండా అందరూ కలిసి ఉండాలని, దళితులపై దాడులు ప్రతి రోజూ పెరుగుతున్నాయని, ఈ దాడులను వెంటనే అరికట్టాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని, వాటికి వ్యతిరేకంగా మనం అందరం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రత్న రవీందర్, మోతే రాజేష్, రత్న భరత్, రత్న సురేష్, రత్న శ్రీనివాస్, రొడ్డ భరత్, కసిపాక సతీష్, రత్న చంటి, మాదుగుల సంపత్, రత్న కుమార్, రత్న నాగరాజు, సందీప్ తదితరులున్నారు.

## పెద్దపల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి సందర్భంగా స్థానిక అమర్ నగర్ చౌరస్తాలో ఆదివారం ఛత్రపతి యువసేన అధ్యక్షులు దేవనంది నవీన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం దేవరాజు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ అందించిన స్ఫూర్తితో యువకులు ముందుకు నడవాలని అన్నారు. కార్యక్రమంలో చించు సురేష్, గరిగంటి నరిసింహ రాజు, పెద్ది శ్రీను, కావేటి కార్తిక్, దేవనంది సాగర్, గండి తిరుపతి, రాకేష్, సాయి హిందూ, కళ్యాణ్, సతీష్, నరేష్ తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బల్మూరి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బల్మూరి వెంకట్ ఆదివారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు, మల్యాల, కనగర్తి, భోగంపాడు, మర్రివానిపల్లి, పాతర్లపల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి వెంట ఇల్లందకుంట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాదయాత్రపై రాళ్లు రువ్వడం సరికాదు

కోరుట్ల, ప్రభాతవార్త



వైఎస్సార్ టీపీ అధినేత వైఎస్.షర్మిల చేపడుతున్న ప్రజా ప్రస్థానం మహా పాదయాత్రపై బీఆర్ఎస్ నాయకులు రాళ్లు రువ్వడం సరికాదని వైఎస్సార్‌టీపీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ చెదలు సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాళ్ల దాడి చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేయకుండా షర్మిల పాదయాత్ర రద్దు చేయడం విడ్డూర మన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అందినకాడికి దోచుకుంటున్న బీఆర్ఎస్ నాయకులకు సరైన రీతిలో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

# హరిత తెలంగాణ సాధ్యమవుతుందా..!

**-నాటిన మొక్కలకు సంరక్షించడంలో నిర్లక్ష్యం**
**-హరితహార ఆశయం నిర్వర్యం**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



హరిత తెలంగాణ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హరితహార కార్య క్రమంలో భాగంగా గ్రామ గ్రామాన మొక్కలు నాటిన సంగతి తెలిసిందే. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం హరితహార కార్యక్రమాలు ప్రవేశ పెట్టి కొన్ని లక్షల మొక్కలు నాటడం జరిగింది. కానీ వాటిని సంరక్షించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడంతో హరితహారం యొక్క ఆశయం నిర్వీర్యమవు తుందని పర్యావరణ ప్రేమికులు ఆరోపి స్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహార కార్యక్రమం కోసం కొన్ని కోట్లు వేచించి అధికారులను అలర్ట్ చేస్తూ మొక్కల పెంపకం ఆవశ్యకతను ప్రజలకు వివరిస్తూ పర్యావరణ పరిరక్షణకు నిరంతర కార్యక్రమాలు చేపడుతున్న మరొక్క పక్క నాటిన మొక్కలను అధికారులు కన్నెత్తి చూడక వాటిని కాపాడంలో విఫల మయ్యారు. వానాకాలం పోయేసరికి నాటిన దగ్గరే మళ్లీ మళ్లీ నాటాల్సి పరిస్థితి నెలకొంది. నాటిన మొక్కల్లో ఎన్ని బతుకున్నాయి. ఎన్ని చనిపోయినాయి అధికారులకు తెలియడం లేదు. వానకాలం వచ్చే సరికి మళ్లీ హరితహారం పేరుతో కార్యక్రమాలు చేపట్టి ప్రజాధనం వృథా అవుతుందాని కొందరు మండిపడుతున్నారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగం మొక్కలు నాటడంపై చూపుతున్న శ్రద్ధ వాటిని సంరక్షించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. తాజాగా ఇంద్రవెల్లి మండలంలో వివిధ గ్రామాలలో రోడ్డు పక్కన నాటిన మొక్కలకు సకాలంలో నీరు అందించక మొక్కలు ఎండిపోయి చనిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మొక్కలకు నీరు అందించడానికి ప్రతి పల్లెకి ట్రాక్టర్, నీటి ట్యాంకర్ కల్పించిన అధికారులు మాత్రం మొక్కలకు నీరు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. నాటిన మొక్కల్లో 40శాతం కూడా బ్రతికి లేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి 100శాతం మొక్కలను కాపాడి హరితహారం లక్ష్యాన్ని అధిగమించాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# రోడ్లు, కల్వర్టులను జర బాగు చేయండి సార్...

**-ప్రమాదకంగా కల్వర్టులు, రోడ్లు...**
**-ఇబ్బందుల్లో ప్రయాణికులు**
**-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఎక్కడైనా కొత్త వంతెనలు, కల్వర్టులు రోడ్డు విశాలంగా చేసి రోడ్డు ప్రమాదాలు తగ్గడానికి కడతారు. కానీ ఇక్కడ మాత్రం దాదాపు పదేళ్ల క్రితం ఇరుకుగా ఉన్న కల్వర్టును పెంచి విశాలంగా చేశారు. అయితే కొత్తగా పెంచిన కల్వర్టును పాత కల్వర్టు భాగంతో లెవల్ చేసి తారు వేయకపోవడంతో వేసిన మొరం కూడా పూర్తి లెవల్‌గా వేయకపోవడంతో కొత్త కల్వర్టు భాగం మీదుగా వాహనాలు ఎప్పుడూ ప్రయాణించ లేదు. రెండు భారీ వాహనాలు ఇరువైపులా సాఫీగా వెళ్లిపోయేలా కట్టిన ఆ కల్వర్టు అలా నిరుపయోగంగా మారాయి. అక్కడనున్న చిన్న మలుపుతో ప్రమాదాలకు నిల యంగా మారింది. ఇప్పటికైనా అక్కడ కనీస ఒక్క ట్రాక్టర్ మొరం వేసినా రెండు వైపులా వాహనాలు చేస్తే ప్రమాదాలకు ఆస్కారం ఉండదు. అక్కడ కొత్త కల్వర్టు కట్టి కూడా నిరుపయోగంగా మారాయి.



ఆ రోడ్డులో మరో నాలుగైదు చోట్ల రెండు భారీ వాహనాలు ఒకేసారి వెళ్లలేని పరిస్థితి ఉండి ప్రమాదాలకు నిలయాలుగా ఉన్నాయి. బైపాస్ రోడ్డు దగ్గర, పొన్నారి, కోడద్ మధ్య హస్నాపూర్ దగ్గర వడ్డాడి రోడ్డు దగ్గర, అంతేకాదు ఆదిలాబాద్‌కు అనుకొని ఉన్న రాంపూర్ బస్టాండ్ దగ్గర అంతర్రాష్ట రహదారిపై గుంతలు రోడ్డు మారి వాహనదారులకు ఇబ్బందులు ఎదుర వుతున్నాయి. చాలా మంది అక్కడ టూ వీలర్లు అదుపు తప్పి పడిపోయిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. ప్రజాప్రతినిధులు ఇప్పట ికైనా పట్టించుకోని వీటిని బాగు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## యువత చెడు దారిలో నడవద్దు

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల యువకులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ సామాజిక స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేస్తూ యువత ముదుకు వెళ్లాలని, చెడు మార్గంలో నడకుండా హిందూ సమాజం ఉద్ధరణ కోసం పాటుపడుతూ, సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊరి పెద్దలు, యువత పాల్గొని ఘనంగా నిర్వహించారు.

**-హిందూవాహిని ఆధ్వర్యంలో...**

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను జామ్ గ్రామంలో ఆదివారం రోజున హిందూవాహిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శివాజీ యువతరానికి ఆదర్శనమని, శివాజీ అడుగుజాడల్లో యువత నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూవాహిని జిల్లా సహ సమ్యోజయ్ దాసరి ప్రశాంత్, దాత్రిక రాము, కరిపె విలాస్‌చారి, పతాని నరేష్, బండి సురేష్, వినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన ఐఎన్‌టియుసి ఘన విజయం సాధిస్తుంది

**-ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్**

నస్పూర్, ప్రభాతవార్త




సింగరేణిలోని 11 ఏరియాల్లో ఐఎన్‌టియుసి పటిష్ఠంగా ఉందని, ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన ఐఎన్‌టియుసి ఘన విజయం సాధిస్తుందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల ఆలస్యానికి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలదే బాధ్యత అని అన్నారు. సింగరేణిలో ఎన్నికలు జరగపోవడంతో కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల విషయంలో కోర్టుకు పోయిన ఏఐటియుసి, కోర్టు తీర్పు మేరకు ఎన్నికలు నిర్వహించకపోతే కోర్టుకు పోవాలి కానీ ధర్నాలు చేయడమేంటని ప్రశ్నించారు.

**ఐఎన్‌టియుసిలో చేరికలు...**

కాంగ్రెస్ పార్టీ నాయకులు కలవేన శ్యామ్, రావుల కృష్ణమూర్తి, సీలం చిన్నయ్య, భీం రవిలు ఆదివారం ఐఎన్‌టియుసిలో చేరారు. వీరికి జనక్ ప్రసాద్ యూనియన్ కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం నియామక పత్రాలు అందజేశారు. వీరి చేరికలో శ్రీరాంపూర్ ఏరియాలో ఐఎన్‌టియుసి బోలపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు జెట్టి శంకర్ రావు, కాంపల్లి సమ్మయ్య, భీం రావు, గరిగె స్వామి, తిరుపతి, రవి శంకర్, వెంకటేశ్వర్లు, జీవన్ రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# ఆదిలాబాద్ వార్త

## గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్రను విజయవంతం చేయండి

జైనూర్,ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహిం చనున్న గ్రామ పంచాయతీ కార్మికుల పాదయాత్రను విజయవంతం చేయా లని సీఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం జైనూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న వివిధ కేటగిరి కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేలు, పీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కారోబార్లకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని, జీవో నెంబర్ 51ను సవరించాలనే డిమాండ్‌లతో సోమవారం జిల్లా కేంద్రంలో కార్మికుల పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట కార్మికులు శంభు, పుష్ప, నగనరాణి, పోశవ్వ, వెంకమ్మ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముసిగిన శివరాత్రి ఉత్సవాలు

జైనూర్,ప్రభాతవార్త :



శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జైనూర్ మండలంలోని పట్నాపూర్‌లో గల పూలాజీ బాబా సిద్దేశ్వర సంస్థలో రెండు రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరగగా ఆదివారం ముగింపు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిద్దేశ్వర సంస్థలో పూలాజి బాబా సమాధి మఠంలో వక్తలు నాయకులు, అధికారులు, భక్తులు పూజలు చేసి బాబా ఆశీస్సులు పొందారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పూలాజీ బాబా ప్రజల్లో మార్పు తేవాలని ఆయన ఆధ్యాత్మిక ధ్యాన ప్రవచనాలతో లక్షలాది కుటుంబాల్లో అధ్యాత్మిక మార్పులు తెచ్చి వెలుగులు నింపారని అన్నారు. ఈ వేడుకలకు వందల మంది భక్తులు రావడంతో జైనూర్ ఎస్సై మధుకర్, ఏఎస్ఐ ఉమేష్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పట్నాపూర్ సర్పంచ్ కందారే బాలాజీ, మహారాష్ట్ర కుమ్మరి కేర్ మాజీ ఎమ్మెల్యే ఉత్తంరావు, ఇంగ్లే, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ సతీమణి, మంచిర్యాల విద్యుత్‌శాఖ ఎస్సీ, ఉమ్మడి జిల్లా రాయిసెంటర్ సర్మేడి మెస్రం దుర్గు, జయవంత్ మహరాజ్, హేమలత బ్రిడ్జిల్లాల్, సిద్దేశ్వర సంస్థాన ప్రధాన కార్యదర్శి వానమ్‌రావు, ఇంగిలే, సుభాష్, దాదారావు, విష్ణు,ముఖడే, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలి

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

చెన్నూరు నియోజకవర్గం మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదివారం రోజున రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా అబ్దుల్ అజీజ్, పట్టణ ఇంచార్జ్‌గా సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్యను నియమించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులతో పాటు పార్టీ నాయకులందరినీ కలుపుకొని సమిష్టితో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. పట్టణ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పట్టణ అధ్యక్షులుగా నియమించిన ముఖ్యమంత్రి శ్రీ కేసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌కు, ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందని ఒక నిదర్శనమని ఈ పదవితో మాకు మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు. పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య పట్టణ ఇంచార్జ్ నియమించిన ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు, కేసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. రామకృష్ణాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని రాజకీయ శక్తిగా మార్చడానికి కృషి చేస్తాను. ఎమ్మెల్యే ఆశీస్సులతో మున్సిపాలిటీ అభివృద్ధితో పాటు రామకృష్ణాపూర్ పట్టణ అస్తిత్వానికి కృషి చేస్తాను. వచ్చే సాధారణ ఎన్నికల్లో రామకృష్ణాపూర్ నుండి అధిక మెజారిటి, మున్సిపల్ ఎన్నికల్లో అన్ని సీట్లు గెలిపించడమే మా ముందున్న లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు, పార్టీకి మరింత సేవ చేసేలా ఇంచార్జ్ నియమించిన ఎమ్మెల్యేకు ఎల్లప్పుడు రుణపడి ఉంటాను అని అన్నారు.

# నేడు ఉట్నూరు ఐటీడీఏ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి

**- తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకయ్యగారి భూమయ్య**

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ సమావేశాల్లో 9వ తేదిన వాల్మీకి బోయ, ఖాయితీ, లంబాడాతో పాటు మరో 11 కులాలను షెడ్యూల్ తెగల(ఎస్టీ) జాబితాలో చేరుస్తూ శుక్రవారం సీఎం కేసీఆర్ తీర్మాణాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీనిని వ్యతిరేకిస్తూ పిలుపునివ్వడం జరిగిందని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకయ్యగారి భూమయ్య ఆదివారం రోజు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 9 తెగల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయకపోగా పైగా మరో 11 కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 ఏళ్లు గడిచినా ఆదివాసులకు సరైన విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. అసలైన గిరిజన తెగలకు దక్కాల్సి న హక్కులను లంబాడీలు దోచుకుంటుంటే వారిని ఎస్టీ జాబితాలోంచి తీసివేయక కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారని అన్నారు. గిరిజన గూడాల్లో ఇంటింటికి తిరిగి వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఓటుతో సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఆదివాసులు సాగుచేసుకుంటున్న అటవీ భూములకు ఎటువంటి షరతులులేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈనెల 20వ తేదిన సోమవారం రోజు ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ముట్టడికి అన్నివర్గాల ప్రజలు తొమ్మిది తెగల ఆదివాసి ప్రజలు ఉద్యోగులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మిక, కర్షకవర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అశ్వాల నృత్యాలు**

**-బందోబస్తు పర్యవేక్షించిన ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి**

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి వేడుకలు ఆరె మరాఠ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్, రాజమాత జిజియా బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి మజీద్ చౌక్, గాంధీచౌక్,బస్టాండ్ మీదుగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో అశ్వాలు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదేవిధంగా యువకులు డప్పుచప్పుల మధ్య నృత్యాలు చేశారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. సమాజంలోని ప్రతీ ఒక్కరు సమాజంలో సమాన హక్కులు ఉండాలని ఆయన సూచించిన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. యువకులు ఆయన జీవిత చరిత్రను చదవాలని అన్నారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి, ఎస్సై తిరుపతిలు గట్టిబందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామారావుపటేల్, సర్పంచ్



వెంకటాపూర్ రాజేంధర్, బిజెపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ ఎంపిటిపి పోతన్న యాదవ్, నాయకులు ఆరె మరాఠ సంఘం సభ్యులు లక్ష్మణ్ పటేల్, మారుతి, సాయినాథ్ పటేల్, సంతోష్ కదం, మదన్‌మోరే, పవన్ పటేల్, మధుకర్, శంకర్ పటేల్, పవన్ జాదవ్, నాగేష్ జాదవ్, యువకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుని ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పూజలు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని యాకర్‌పల్లి గ్రామంలో బసవేశ్వరుడి దేవాలయంలో ఆదివారం రోజు మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటి చైర్మెన్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బసవేశ్వరుడిని దర్శించుకోవడం జరిగింది. మహేశ్వర్‌రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు రాంశంకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ దశరథ్ రాజేశ్వర్, లక్ష్మణ్‌చంద నాయకులు సరికెల గంగన్న, శ్యామల వీరయ్య, ఆలయ కమిటి చైర్మెన్ చిదగు రాజేశ్వర్‌రెడ్డి, విడిసి చైర్మెన్ కల్లూరి సుదర్శన్, ఉప సర్పంచ్ సాయెంధర్, కుంటోల్ల శ్రీకాంత్, చిన్నోళ్ల లక్ష్మారెడ్డి, వడ్లకొండ నవీన్, మేకల చంద్రశేకర్, గణేష్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## బండకింది మల్లన్న జాతర ప్రారంభం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నర్సాపూర్(జి) మండలంలోని గొల్లమాడ గ్రామంలో పురాతన ఆలయమైన బండకింది మల్లన్న జాతరను సోమవారం నుంచి ప్రారంభం కానుందని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. పురాతన కాలం నుంచి అడవిలో వెలసిన మల్లన్న ఒగ్గు వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి అంబాల కార్యక్రమం మంగళవారం రోజు సాయంత్రం జరుగుతుందన్నారు. అనంతరం జబర్ధస్త్ సభ్యులతో సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ ఉద్యమ నాయకుడు తోట లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. నిర్మల్ జిల్లాలోని ప్రత్యేక ఆలయంగా బండకింది మల్లన్న అంటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్న మహేష్, ఎంపిటిసి ధనగరి రాజవ్వ, లంబడి గంగాధర్, కాల్వలింగం, కుమ్మరి రమేష్, నాకిడి రమేష్, కాంట్రాక్టర్ వినోద్‌రెడ్డి, లంబడి గజేంధర్, ధనగరి పరశురాం, నాకిడి లస్మన్న, కతూరి లక్ష్మణ్, కుమ్మరి భాస్కర్, లింగాల శ్రీనివాస్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వేణు గోపాలకృష్ణకు ఘన సన్మానం

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ఎంవోగా పనిచేస్తున్న డాక్టర్ వేణుగోపాల కృష్ణకు జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పురస్కారాలు వరించాయి. మంత్రి ఐకెరెడ్డి ప్రశంసలతోపాటు జడ్పీ చైర్మెన్ విజయలక్ష్మి రామ్‌కిషన్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ఎన్నో ప్రశంసాపత్రాలు అందుకుని సన్మానాలు పొందారు. ప్రైవేటు ట్రాక్స్ ప్రాక్టీస్ లేకుండా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉత్తమ సేవ చేవలకు గాను పోలీసు, మెడికల్ లీగల్ పోస్టుమార్టం కేసులలో ఎన్నోసహాయ సహకారాలకు గాను డాక్టర్ జి.వి. వేణుగోపాలకృష్ణకు వివిధ శాఖల వారు సేవలను గుర్తించి ఎన్నో గౌరవాలను అందించారు. మహాశివరాత్రి పర్వదినాన లక్ష్మణచాంద మండలం బాబాపూర్ గ్రామం శివాలయంలో ఆలయ కమిటి చైర్మెన్ సురేష్‌రెడ్డి, బాబాపూర్ సర్పంచ్ , లక్ష్మణచాంద ఎస్సై జి.రాహుల్, సిబ్బంది సునీల్, సంజు, అశోక్, సిద్దు తదితరులు డాక్టర్ వేణుగోపాలకృష్ణ దంపతులకు ఘనంగా సన్మానం చేశారు.

## ప్రతి ఒక్కరూ శివాజీ చూపిన మార్గంలో నడవాలి

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*

నిర్మల్ మండలంలోని న్యూముజ్గి గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంను ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ సమాజాన్ని తీర్చిదిద్దడంలో శివాజీ ఎంతో కృషిచేశారన్నారు. ఆయన సేవలు ఎల్లప్పుడు గుర్తుండెలా గ్రామాల్లో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతీఒక్కరు ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్, యూత్ అధ్యక్షులు గంగా ప్రసాద్, ఉపాధ్యక్షులు రమేష్, కార్యదర్శి నరేష్, సంయుక్త కార్యదర్శి నవీన్, కారోబర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండలం వంజర్ గ్రామంలో ఆదివారం రోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది. వంజర్ హిందూవాహిని, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రమ స్థాపన కమిటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నిర్మల్ పట్టణ, వివిధ గ్రామాల నుంచి హిందూబంధువులు అధికసంఖ్యలో తరలివచ్చారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం కమిటి ప్రతినిధులు శివాజీ మహారాజ్ ఉత్సవ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంజర్ హిందూవాహిని సభ్యులు, జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి, డాక్టర్ రఘునందన్ రెడ్డి, అడెల్లి పోచమ్మ దేవస్థాన మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, కరిపె విలాస్, తిరుమల చారి, తదితరులు పాల్గొన్నారు.

## హిందూవాహిని శివాజీ జయంతి వేడుకలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



హిందూవాహిని సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిర్మల్ పట్టణంలోని శివాజీ చౌక్‌లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ, హిందూవాహిని నాయకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో ప్రతీ హిందువు నడవాలని, ఆయన జీవితం ప్రతీఒక్కరికి ఆదర్శనమని అన్నారు. ఛత్రపతి శివాజీ ఒకవేళ జన్మించకపోయి ఉంటే ఈ దేశం ఇస్లాం దేశంగా మారుతుండేదని అన్నారు. ధర్మవ్యతిరేకుల పట్ల జాగ్రత్తగా ఉంటూ లవ్ జిహాదీ, మత మార్పిడుల పట్ల హిందువులను అప్రమత్తం చేయాలని ఛత్రపతి శివాజీ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మెడిసెమ్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల హరీష్, శంకర్, మనోజ్, సోలాపూర్ రాజేశ్వర్, అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, వడ్లకొండ అలివేలు, శాంతిలాల్ పటేల్, కదం నారాయణ, ఒడిసెల అర్జున్, గిల్లి విజయ్, కొండాజి శ్రావణ్, రామోజు నరేష్, అల్లం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాగులవాడలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

*నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :*



నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ కాలనీలో హిందూ వాహిని ఆధ్వర్యంలో మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహా రాజ్ విగ్రహ ఏర్పాటుకు కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేంధర్ ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు గోనెల శశిరాజ్, కాలనీయూత్ సభ్యులు కుర్మ రాజు, అడ్ప నవీన్, అయిట్ల ప్రవీణ్, అల్లం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి వేడుకలను ఘనంగా కాగజ్‌నగర్‌లో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాజీ చౌక్‌లో ఛప్రతి శివాజి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కరీంనగర్ విభాగ్ సేవ ప్రముఖ్ మాధవరం జెరంగస్వామి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నాయకులు, సభ్యులు, హిందూ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కొరకై యువత ముందుకు రావాలి

**-ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావు**

జన్నారం, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లాలోని ప్రతీ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కొరకై యువత ముందుకు రావాలని ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావు పిలుపునిచ్చారు. ఆదివారం రోజు జన్నారం మండలం కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావు, మాజీ ఎంపి రాథోడ్ రమేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మంచి పరిపాలనదక్షుడు, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేశారని, అంకితభావంతో పనులు చేయడంతో అందరికి ఆదర్వంతుడు అయ్యారని అన్నారు. యువత ఆయన ఆశయాలకు అను గుణంగా నడుచుకోవాలని, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. అనంతరం మండలంలోని కవ్వాల్ గ్రామంలో, దేవుని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ నూతన విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు రఘునాథ్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోనే మొట్ట మొదటి ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కవ్వాల్ గ్రామ యువకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జన్నారం బిజెపి మండల అధ్యక్షులు గోలి చందు, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రమాదశాత్తు చెరువులో పడి యువకుడి మృతి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని మోదెల గ్రామానికి చెందిన కల్లెటి శశి కుమార్(26) అనే యువకుడు ప్రమాదవశాత్తు గ్రామ శివారులో చెరువులో పడి మృతి చెందినట్లు ఎస్సై లక్ష్మన్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతునికి చిన్నతనం నుండి ఫిట్స్ వ్యాధి ఉంది. తల్లితండ్రులు ఆసుపత్రిల్లో చూపించిన వ్యాధి నయం కాకపోవడంతో పదవ తరగతి వరకు చదివించి ఆ తర్వాత చదువు మాన్పించి వైద్యులు చెప్పిన మందులు వాడుతున్నారు. ఈఈ నెల 18వ తారీఖున ఇంట్లో కుటుంబ సభ్యులు అంతా పండుగ సందర్భంగా పనిమీద ఉండగా మధ్యాహ్నం 2.30గంటలకు బహిర్భూమికి వెళ్లగా అక్కడ ఫిట్స్ రావడంతో ఒక్కసారిగా అందులో పడి చనిపోయాడు. మృతునికి ఇంకా పెళ్లి కాలేదని మృతుని తండ్రి రాజన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## పెళ్లి కావలసిన జంట పరలోకానికి పయనం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త





ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం దొనబండ గ్రామానికి చెందిన నాగవెల్లి శ్రీకాంత్(26) ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన సంఘవి (24) అనే యువతీ గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. విషయం కుటుంబ సభ్యులకు తెలపడంతో కులాలు వేరైనప్పటికీ ఇరువురి కుటుంబ సభ్యుల ఒప్పందం మేరకు వివాహం జరిపేందుకు నిర్ణయించుకున్నారు. శ్రీకాంత్ ఆటో డ్రైవర్ కావడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తి అప్పుల పాలయ్యాడు. పెళ్లి నిశ్చయమవడం, ఎక్కువ అప్పులు అవ్వడంతో మనస్థాపం చెంది హాజీపూర్ మండలంలోని గుడిపేట గ్రామ పరిధిలోని శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు సమీప పోచమ్మ టెంపుల్ వద్ద తన కాబోయే భార్య సంఘవి ముందు గత రెండు రోజుల కిందట క్రిమిసంహారక మందు తాగాడు, తనే లేని జీవితం ఎందుకని మనస్థాపం చెంది ప్రియురాలు సంఘవి కూడా పురుగుల మందు సేవించింది. గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో మంచిర్యాలలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో శనివారం సాయంత్రం శ్రీకాంత్ చనిపోగా, రాత్రి సంఘవి కూడా చనిపోయింది. ప్రేమికుల మృతితో రెండు కుటుంబాల మధ్య విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి హాజీపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

ఛత్రపతి శివాజీ మహరాజ్ 393వ జయంతి వేడుకలను ఘనంగా కాగజ్‌నగర్‌లో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాజీ చౌక్‌లో ఛ్రపతి శివాజి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కరీంనగర్ విభాగ్ సేవ ప్రముఖ్ మాధవరం జెరంగస్వామి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నాయకులు, సభ్యులు, హిందూ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**-బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్**

లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త



ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ అన్నారు. ఆదివారం కొత్తూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా గోస బీజేపీ భరోసా సమావేశంలో వెరబెల్లి రఘునాథ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దివాకర్ రావు అసమర్థత వల్లనే గూడెం లిఫ్ట్ పైపుల మార్పు పనులు మొదలు కావడం లేదని అన్నారు. గూడెం లిఫ్ట్ నీరు అందకా ఎండిపోయిన పంటలకు ఎకరానికి 25,0000వేల చొప్పున నష్టపరిహారం రైతులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లక్షరూపాయాల పంట రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయకుండా రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసిఆర్ నిరంకుశ పాలనను రాష్ట్రం నుండి తరిమికొట్టి బీజేపీ పార్టీని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, తోట సతీష్, తగరపు గంగన్న, శ్రీరామ్, వినోద్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ పార్వతుల కళ్యాణం

జన్నారం, ప్రభాతవార్త



జన్నారం మండల కేంద్రం లోని పెద్దగుట్టపై వెలసిన కేతేశ్వరా కంకాలమ్మ శివాల యంలో ఆదివారం రోజు శివపార్వతుల కళ్యాణం వేద పండితుల చేత ఘనంగా నిర్వహించారు. మహా శివ రాత్రి పర్వదినం మరు నాడు ప్రతీ సంవత్సరం ఈ ఆల యంలో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగా జరుపుతారు. విచ్చేసిన భక్తులకు ఆలయ చైర్మన్ నర్సింగరావు ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొనకల్ గ్రామ పంచాయతీ కో ఆప్షన్ మెంబర్ నగురు భాగ్యలక్ష్మీ, ఆలయ కమిటీ మెంబర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజి జయంతి

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండల కేంద్రంలో ఆదివారం ఛత్రపతి శివాజి మహరాజ్ 393వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భాజా భజం త్రీలతో పాటు మంగళ హారతులతో మహి ళలు ఛత్రపతి శివాజీ మహ రాజ్‌కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరెకుల అధ్యక్షుడు పెంటు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల జెడ్పిటిసి డాక్టర్ అజయ్‌కుమార్, వాంకిడి సర్పంచ్ బండే తుకారాం, సింగిల్ విండో చైర్మన్ జాబోరే పెంటు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు చాప్లె సీతారాం, మండోకర్ దాదాజీ, జాబారే గణేష్, మండోకర్ మల్లయ్య, మక్కాజీ, ఆరె సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

**-పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు**

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని మ్యాదరిపేటలో మ హాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలోని శివ పార్వ తుల కళ్యాణం కన్నుల పండుగాగ జరిగింది. ఇట్టి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా స్వామి వార్లకు స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు దంపతులు పట్టు వస్త్రాలు, తంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేటలో శివాజీ సేన ఆధ్వ ర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా శివాజీ సేన వ్యవస్థాపకులు వేముల మధు మాట్లాడుతూ 16సంవత్సరాల వయసులోనే పరాయి పాలకులపై సమర శంఖం పూరించి దేశ భక్తిని చాటుకుని, మరట్వాడ రాజ్య స్థాపన చేశాడు. శివాజీ జీవితం నుంచి ఈ రోజు యువకులు జాతీయత, దేశ భక్తి, స్వదేశీ, మాతృ భక్తి నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పు సతీష్, బండి రాజలింగు, చాతరాజు శివ శంకర్, కాంద్రపు వంశీ, ఎంబడి వెంకటేష్, కొండ నరేష్, గొల్ల రాజేష్, మద్రిపెల్లి శ్రీనివాస్, పైడిపాల రమేష్, బాణాల రత్నం, ఈశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేలాల మల్లిఖార్జునస్వామి ఆలయంలో రామగుండం సీపీ ప్రత్యేక పూజలు

నస్పూర్, ప్రభాతవార్త

జైపూర్ మండలంలోని వేలాల మల్లిఖర్జున స్వామి ఆలయాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదివారం మంచిర్యాల డిసిపి కేకన్ సుధీర్ రామ్ నాథ్, జైపూర్ ఏసిపి జి.నరేందర్‌లతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాట్లు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరిగిందన్నారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ రాజు, జైపూర్ ఎస్సై రామకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట వారసంతలో జనంపై ఊర కుక్క దాడి

**-పలువురికి తీవ్రగాయాలు**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

లక్షెట్టిపేట పట్టణ మున్సిపాలిటీలో ప్రతి ఆదివారం జరిగే వారసంతలో కూరగాయల కొనుగోలు కోసం వచ్చిన జనంపై ఊర కుక్క దాడి చేసిన సంఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి, గాయపడ్డ వారిని లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించామని లక్షెట్టిపేట ప్రభుత్వ వైద్యురాలు పవిత్ర తెలిపారు. ఈ సంఘటనపై పట్టణంలోని ప్రజలు భయభ్రాంతులకు గురువుతున్నారు. ఇంతకుముందు రాత్రి మాత్రమే దాడి చేసే కుక్కలు ఇప్పుడు పగలు కూడా దాడి చేస్తున్నాయని వాపోతున్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు వీధి కుక్కల విషయంలో తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరుతున్నారు.

# కొత్తగా నియమించిన ఖాజీలకు ఘన సన్మానం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిర్పూర్ ఖాజీగా రఫీక్ ఖసిని, కాగజ్‌నగర్ ఖాజీగా ఆరిఫోద్దీన్ అశ్రఫిలను నియమించింది. ఆదివారం కాగజ్‌నగర్ పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో కాగజ్‌నగర్ మస్జిద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖాజీలుగా నియమితులైన ఇద్దరు యువకులకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మైనార్టీ నాయకులు ఖాజీలు రఫిక్ ఖసిని, ఆపిఫోద్దీన్ అశ్రఫిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ మైనార్టీల కోసం ప్రభుత్వంతో మాట్లాడి మన ప్రాంతానికి ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కృషిచేస్తు అన్ని మతాలకు పెద్దన్నగా ఉంటునాన్నరని ఎమ్మెల్యేకు ప్రతీ ఒక్కరు అండగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ కుల మతం అనే బేధాలు లేకుండా అన్ని వర్గానికి, ప్రతీ పేదవాడికి ప్రభుత్వం వచ్చే సంక్షేమ పథకాలు అందేలా తన వంతు సహకారం, కృషి చేస్తానని అన్నారు. విద్యాభివృద్ధికి మైనార్టీ గురుకులాలు, పేదింటి ఆడబిడ్డ పెళ్లికి షాదిముబారక్ లాంటి అనేక పథకాలు ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రతీ ఒక్కరు అండగా ఉండాలని అన్నారు. అదే విధంగా కాగజ్‌నగర్ మైనార్టీ గురుకుల పాఠశాలలో అధిక సంఖ్యంలో పిల్లలని చేర్పించాలని తల్లిదండ్రులను ఎమ్మెల్యే కోరారు. ఈ సంరదృంగా మైనార్టీ పెద్దలు ఖాజీలకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, ముస్లీం మత పెద్దలు, ముస్లీం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఈస్‌గాం శివమల్లన్న జాతర

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త : కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివ మల్లన్నస్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని మూడు రోజుల పాటు నిర్వహించిన జాతర మహోత్సవ కార్యక్రమంలో ముగిశాయి. ఆదివారం చివరి రోజు ఉదయం నుండే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వేద పండితులు నరహరి శర్మ, ఆలయ అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో జాతరకు భారీగా భక్తులు రావడంతో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఉండేందుకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి గర్రెపల్లి వేణుగోపాల్‌గుప్తా, ఆలయ కమిటి చైర్మన్ ఇందారపు రాజేశ్వరావు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. భక్తుల కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతరలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మంచినీరు, పారిశుధ్య పనులు చేపట్టారు. జాతర సందర్భంగా ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, ఈస్‌గాం ఎస్ఐ జగదీష్ పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

పెంచికల్‌పేట్,ప్రభాతవార్త :



పెంచికల్‌పేట్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఛత్రపతి జయంతి పురస్కరించుకొని ఊరూరా కాషాయం జెండా ఎగరవేసి శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి స్వీట్లు పంచారు. మండలంలోని ఎల్కపల్లి, బొంబాయి గూడ, మొట్లగూడ, పోత పల్లి, కొండపల్లి, చేడ్వాయి,అగర్‌గూడ గ్రామాలలో ఆరెకుల మండల అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు. ఆరెకుల బాంధవుల ఆరాధ్యదైవంగా భావించే ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి ర్యాలీ తీస్తూ జై శివాజి నినాదాలతో హోరెరత్తించారు. ఈ సందర్భంగా ఆరెకుల సంఘం నాయ కులు డోకె మహేష్, చప్పిడి సత్యనారాయణ,చౌదరి తిరుపతి, బండు శ్రీనివాస్, సత్తన్న, మాట్లాడుతూ ఆయన చేసిన ప్రజా శ్రేయస్సు పాలనా, ఢిల్లీ సుల్తాన్లపై తిరుగుబాటు చేసి విజయం సాధించిన తీరు గురించి ఆయన చూపిన ఐక్యత తెగింపు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాబురావు, అశోక్, సుధాకర్, బాపూజీ, శేఖర్, ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలి

జైనూర్,ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలని జైనూర్ సీఐ రామకృష్ణ అన్నారు. శనివారం రాత్రి జైనూర్ మండలంలోని ఆలిగూడా గ్రామంలో గల జల్కర దేవి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని నిర్వహించిన సప్తాహ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఐ రామకృష్ణ, ఎస్ఐ మధుకర్‌లు పాల్గొన్నారు. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అధ్యాత్మీకంలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైవంత్ మహరాజ్, నాయకులు ఉయిక చందన్‌షావు, గణపత్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

దహెగాం,ప్రభాతవార్త :



దహెగాం మండల కేంద్రంతో పాటు పలు గ్రామపంచాయతీలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భాజాభజంత్రీలతో పాటు మంగళహారతులతో ర్యాలీ నిర్వహించారు. సంఘం నాయకులు, ఛత్రపతి శివా జీకి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరెకుల మండల అధ్యక్షుడు తుమ్మిడి నారాయణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వీధివీధిన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో దహెగాం సర్పంచ్ పుప్పాల లక్ష్మి,ఎంపిటిసి రాపర్తి జయలక్ష్మి, ఆరెకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బుడిపల్లి వెంకన్న, సంఘం నాయకులు బక్కయ్య, ఉషన్న, తిరుపతి, ప్రకాష్, సంజీవ్, సురేష్, మహేష్, ప్రకాష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## జైనూర్‌లో ఛత్రపతి శివాజి మహరాజ్ జయంతి వేడుకలు

జైనూర్,ప్రభాతవార్త :



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకన్నారు. ఈ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా జిల్లా జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి పాల్గొని నివాళులర్పించారు. జయంతి ఉత్సవ కమిటి సభ్యులు నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. మహానీయుడి ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్, నాయకులు సతీష్, సుబోద్, పూనం మారు, గెడాం లక్ష్మణ్, ప్రకాష్, గణేష్, తదితరులు ఉన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన దుర్గం స్నేహ అనే అమ్మాయి ఇటీవల ఎంబీబీఎస్‌లో ఉస్మానియా యూనివర్సిటిలో సీటు సంపాధించిన సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దుర్గం స్నేహను అభినందించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గం స్నేహ ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం హర్షించదగ్గ విషయమని, మునుముందు తమ సంఘం తరపు నుండి ఎటువంటి సహాయం కోరినా చేయడానికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జయదేవ్ అబ్రహం, శివప్రసాద్, నర్సయ్య, మహబూబ్, బావండ్లపల్లి నర్సయ్య, సుభాష్,నర్సింగరావు, లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు

సిర్పూర్(టి),ప్రభాతవార్త :



సిర్పూర్(టి) మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆరెకుల మండల అధ్యక్షుడు చన్కపురి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఛత్రపతి మహరాజ్ 393వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షడు ఎల్ములే శంకర్, ఉపాధ్యాక్షుడు బొట్టుపల్లి మోహన్, కిర్మారె శ్యామ్‌రావు, జాబర్ మా రుతి, దంద్ర దివాకర్, కిషోర్, శంకర్, సెండే బాలాజీ, చౌదరి భగవాన్, బోయర్ రమేష్, ఎలుములే రమేష్, జాడ కిషన్, దందరే ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీమహారాజ్ జయంతి

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :



చింతలమానేపల్లి మండల కేంద్రంతో పాటు బాబాసాగర్,కర్జెల్లి గూడెం బాలాజీ అనుకోడ, గంగాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో ఆరెకుల సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ 393వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భాజాభజంత్రీలతో పాటు మంగళహారతులతో మహిళలు, యువకులు, ఆరెకుల నాయకులు ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరెకుల మండల అధ్యక్షుడు తోంబ్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబ్బుల వెంకయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు,మండల ఎంపీపీ దుబ్బుల నానయ్య, జడ్పిటిసి దుబ్బుల శ్రీదేవి, చింతలమానేపల్లి ఆరెకుల గ్రామ కమిటి అధ్యక్షులు చౌదరి రాజనన్న, మండల ఆరెకుల యువజన అధ్యక్షుడు దుబ్బుల మహేష్, ఆరెకుల నాయకులు తోంబ్రే మారోతి పటేల్, తోంబ్రే సురేష్, సల్కరి ఉమామహేష్, ఆరెకుల సంగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదాన కార్యక్రమం

సిర్పూర్(టి),ప్రభాతవార్త : సిర్పూర్(టి) మండలంలోని లోనవెల్లి గ్రామంలో ఆదివారం రోజున శివాలయ కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివరాత్రి నీలారం ఉపవాస దీక్షల విరమణ కోసం మహిళలు అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెళ్లొస్తాం రాజన్న...సల్లంగా చూడు రాజన్న





- ముగిసిన మహాశివరాత్రి వేడుకలు - ఇంటిముఖం పట్టిన భక్తులు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి క్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగిన మహాశివరాత్రి జాతర వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకుని శివరాత్రి ఉపవాసాలు, జాగరణ చేశారు. స్వామివారి సన్నిధిలో మూడు రోజుల పాటు గడిపి భక్తిశ్రద్ధలను చాటారు. శుక్రవారం ప్రారంభమైన వేడుకలు ఆదివారంతో ముగిశాయి. దీంతో భక్తులు ఆదివారం ఇంటిముఖం పట్టారు. వెళ్ళొస్తాం రాజన్న సల్లంగ చూడు రాజన్న అనుకుంటూ నెత్తి మీద ముల్లెలతో బస్టాండ్‌కు చేరుకొని తిరుగు ప్రయాణమయ్యారు. గత కొద్ది రోజుల నుండి ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ కలెక్టర్ అనురాగ్ జయంతి, ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేశ్ లు శివరాత్రి జాతర సమీక్షా సమావేశాల్లో తీసుకున్న పకడ్బందీ ఏర్పాట్లలో సఫలీకృతులయ్యారు. జిల్లా యంత్రాంగం ఇక్కడ జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో ఎక్కడా పారిశుద్యం లోపించకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందిని అలర్ట్ చేస్తూ పటిష్ట చర్యలు తీసుకున్నారు. మూడు లక్షల పైచిలుకు భక్తులు స్వామివారి సేవలో తరించారు. ఆర్టీసీ బస్సులను వేములవాడ నుండి ఇతర జిల్లాలకు, వేములవాడ బస్టాండ్ నుంచి ఆలయం వరకు సకాలంలో బస్సులను అందుబాటులో ఉంచడంతో భక్తులకు ఎక్కడా ఇక్కట్లు కలగలేదు. అదనంగా బస్టాండ్‌లు ఏర్పాటు చేసి మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. జిల్లా వైద్యాధికారి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జాతర జరుగుతున్న సమయంలో నిరంతరం విద్యుత్‌ను అందించి ఎక్కడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా సెస్ ఏఈ సుష్మ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్రశాంత వాతావరణంలో జాతర దిగ్విజయంగా పూర్తికావడంతో అన్ని శాఖల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

## రాజన్న సేవలో వైద్య విధాన పరిషత్
# కమిషనర్ అజయ్ కుమార్




**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ఆదివారం రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ విజయలక్ష్మి దంపతులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం గావించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట సెస్ ఎండీ రామకృష్ణ, పిఆర్‌వో ఉపాధ్యాయుల చంద్రశేఖర్, పర్యవేక్షకులు అల్లి శంకర్, ఇన్స్పెక్టర్ సంకెపలి _ పవన్, అర్చకులు శరత్ వేణు తదితరులు ఉన్నారు.

# హృదిహృదిలో పంచాక్షరి జపం

- భక్త జన ప్రియా పాహిమాం - దుబ్బరాజన్న భక్త జన సంద్రం



**సారంగాపూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల,కోనాపూర్ గ్రామంలో ముక్కంటి దర్శనానికి భక్తులు కదిలిరాగా దుబ్బరాజన్న క్షేత్రం పులకరించింది. దుబ్బరాజన్న క్షేత్రం నమ నామ స్మరణతో మారు మ్రోగింది. దుబ్బరాజన్న క్షేత్రం మహా శివరాత్రి బ్రాహ్మోత్స వాలలో భాగంగా మహాశివరాత్రి జాగరణ చేసిన భక్తుల మదిలో ఓం నమఃశివాయ అంటూ ఆదివారం ఉదయం స్వామి వారిని దర్శించుకొని కోడె మొక్కులు గజస్తులం, బంగారం మొక్కులు, గండదీపం, కోనేరు స్నానాలు,తదితర పూజలతో దుబ్బరాజన్న క్షేత్రం భక్తుల సందడిగా మారిపోయింది.

**రాజన్నకు అన్న పూజ....:** దుబ్బరాజన్న ఆలయంలో స్వామివారికి అన్నపూజ కార్యక్రమాన్ని ఆదివారం మధ్యాహ్నం నిర్వహించారు. స్వామివారిని అందంగా పూలమాలలతో నైవేద్యం,అన్నంతో అలంకరించారు. భక్తులు అన్నపూజలో ఉన్న రాజన్నని దర్శించుకొని ముగ్దులైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి కోత్స్న కాంతారెడ్డి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య, తహశీల్దార్ రవిందర్, ఎంపిపి కోల జమునశ్రీనివాస్,జెడ్పిటిసి సభ్యుడు మేడిపల్లి మనోహర్‌రెడ్డి, సర్పంచులు రాజన్న,ఆకుల జమునరాజిరెడ్డి,రమేష్,ఆలయ అర్చకులు సాగర్, చంద్రశేఖర్‌శర్మ, గోవర్ధన శర్మ, రినోవేషన్ కమిటీ సభ్యులు ఒడ్నాల జగన్, శేఖర్‌గౌడ్, రాకేష్, లక్ష్మీరాజం, కవితనరేష్, శ్రీనివాస్, రమేష్, గోపాల కిషన్, ఆలయ అధికారులు రజనీకాంత్, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

# అసైన్డ్ భూములు.. అక్రమంగా మట్టి వ్యాపారాలు





- రాత్రికి రాత్రే మట్టి తరలింపు - రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా
- అన్యాక్రాంతమవుతున్న భూములు - చోద్యం చూస్తున్న రెవెన్యూ శాఖ

**కోనరావుపేట,ప్రభాతవార్త:** పేదోడు అసైన్డ్ భూముల నుంచి తట్టెడు మట్టి తీస్తే హంగామా చేసి, రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేస్తున్న తరుణంలో ఏకంగా ఎకరాల్లోనే ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు. రాత్రికి రాత్రే జేసీబీ సహాయంతో టిప్పర్లు, ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తరలించి, వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్న అధికారులు చోద్యం చూస్తున్నారు. కోనరావుపేట మండలం నాగారం గ్రామ శివారులో గల పొట్టి, పెద్ద గుట్టలను మట్టి వ్యాపారులు తవ్వేస్తారు. సర్వే నెంబర్ 179,71 గల ప్రభుత్వ భూములను నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ ప్రాంతం నుంచి రాత్రి వేళలో మట్టిని సుద్దాల, పల్లిమక్త, వేములవాడ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నా మట్టి వ్యాపారం మండలంలో జోరుగా సాగుతున్నా పోలీసులు, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఈ భూముల నుంచి సుద్దాల, పల్లిమక్తలకు వెళ్లే మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లను సైతం మట్టి వ్యాపారులు ధ్వంసం చేయడంతో, నీరంతా లీకై ఆ ప్రాంతమంతా చెరువును తలపిస్తుంది. దీంతో ఆ రెండు గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. దీంతో తాగడానికి ఆ రెండు గ్రామాలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఆ రెండు సర్వే నెంబరుల్లో 25 ఎకరాలను ఈశ పౌండేషన్‌కు ప్రభుత్వం కేటాయించింది. ఈ ప్రాంతంలో కొయబంత్తూరులో ఉన్న ఆది యోగి విగ్రహం మాదిరిగా, ఇక్కడ ఏర్పాటు చేసేందుకు ఈశ పౌండేషన్ ముందుకు వచ్చింది. కొంత వరకు గుట్ట ప్రాంతాన్ని చదును కూడా చేసింది. పనులు నిలిచిపోవడంతో మట్టి వ్యాపారులకు వరంగా మారడంతో రాత్రి పూట మట్టి వ్యాపారం చేస్తున్నారు. ఇప్పటికే మూడు ఎకరాల్లో మట్టిని తరలించినట్లు స్థానికులు చెబుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి,ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పోస్టల్ ఖాతాల జాతర

మొదటి పేజీ తరువాయి...

ఇటీవలే భారీగా పెంచిన వడ్డీ రేట్లతో మహామేళా పేరిట ఈనెల 20 నుంచి 24 వరకు ఐదు రోజుల పాటు ప్రతి పోస్టాఫీసు పరిధిలో స్పెషల్ క్యాంపెన్ నిర్వహించి,ఎవరికీ అనుకూలమైన స్కీమ్‌లలో వారిని చేర్పించేందుకు సమాయత్తమైంది.భారత తపాల శాఖ ఆదేశాల మేరకు నిర్వహణకు అధికారులు అంతా సిద్ధం చేశారు.ఇప్పటికే సబ్ పోస్టాఫీసుల వారీగా అధికారులు,సిబ్బందితో పోస్టల్ ఎస్పీ వై.వెంకటేశ్వర్లు సమావేశమై మహామేళాను విజయవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పోస్టల్ ఎస్పీ వై.వెంకటేశ్వర్లు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో భారత తపాల శాఖ ఆదేశాల మేరకు అందుబాటులో ఉన్న వివిధ స్కీమ్‌లలో పెద్ద సంఖ్యలో ప్రజలను చేర్పించాలనే లక్ష్యంతో ఈ మహామేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.తపాల శాఖ ఇప్పటికే వడ్డీ రేట్లను భారీగా పెంచిందని,పెరిగిన రేట్ల ప్రకారం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ 8.0 శాతం,సుకన్య సమృద్ధి ఖాతా 7.6,కిసాన్ వికాస్ పత్ర 7.2,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ 7.1, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ 7.0,నెలవారి ఆదాయ పథకం 7.1,ఐదు సంవత్సరాల టైమ్ డిపాజిట్ 7.0,మూడు సంవత్సరాల టైమ్ డిపాజిట్ 6.9,రెండు సంవత్సరాల టైమ్ డిపాజిట్ 6.8,ఒక సంవత్సరం టైమ్ డిపాజిట్ 6.6,రికరింగ్ డిపాజిట్ 5.8,పొదుపు ఖాతా 4.0 శాతంగా వడ్డీ రేట్లు ఉన్నాయని వివరించారు.ఆర్థిక చేయూతనిచ్చే ఈ పోస్టల్ స్కీమ్‌లను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.కరీంనగర్ డివిజన్ వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసులలో ఐదు రోజుల పాటు ఈ స్పెషల్ క్యాంపెన్ కొనసాగుతుందని వివరించారు.మరిన్ని వివరాల కోసం మీ దగ్గరలో ఉన్న పోస్టాఫీసులలో సంప్రదించాలని పోస్టల్ ఎస్పీ ఆ ప్రకటనలో కోరారు.



# మాడిశెట్టికి సాహితీ పురస్కారం

**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాకు చెందిన కళాశ్రీ సాహితీ వేదిక సభ్యుడు,గుండెల్లో గోదారి ఫేం రచయిత మాడిశెట్టి శ్రీనివాస్‌కు యాదాద్రి కొలనుపాక వారు జిల్లా మహా శివరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీ జగిరి శంకర దాసమయ్య మేరుమఠం ఆధ్వర్యంలో విరహోక్షర గోదరి బిరుదును ప్రముఖుల స్వహస్తాల మీదుగా పురస్కారం ప్రధానం చేశారు.ఈ సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కమయిత్రులు మద్దెల సరోజన,అయిత అనిత,ఉజగిరి జమున, వంగ గీతారెడ్డి, లక్కారాజు, శ్రీలక్ష్మి, ఒడెల గంగాధర్, డా.శ్యామ్‌సుందర్, ములస్తం లావణ్య, తదితరులు అభినందనలు తెలిపారు.

